

8వ పేజీలో..

# విద్యార్థులకు మార్గదర్శి

సాహిత్యానికి సేవకుడు బెల్లి యాదయ్య

గ్రామీణ నేపథ్యం నుంచి విద్యా శిఖరాల దాకా ప్రస్థానం

బోధన, పరిశోధన, సాహిత్యంలో విశిష్ట కృషి

అనేక పురస్కారాలు, అవార్డులతో సాహిత్య సేవకు గుర్తింపు!!

ఆచార్యుడిగా పదోన్నతి పొందిన సందర్భంగా ప్రభాతవార్త ప్రత్యేక కథనం


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 11, మార్చి 2026 16 పేజీలు


# తెరవెనుక ఉన్నది.. ఎవరో..?

## సివిల్ సప్లైస్‌లో అక్రమాల కలకలం




అధికారుల కంటే ఔట్సోర్సింగ్ సిబ్బందిదే హవా!

కీలక ఫైళ్లు వారి చేతుల్లోనే..

భోగస్ రైతుల సృష్టిపై పెద్ద నెట్‌వర్క్ అనుమానం

రీ కన్సిలేషన్ పేరుతో అక్రమ వసూళ్ల పర్వం?

విజిలెన్స్ నివేదికను తొక్కిపెడుతున్నారన్న ఆరోపణలు

దశాబ్ద కాలంగా కార్యాలయంలో తిష్ట వేసిన ఔట్సోర్సింగ్ సిబ్బంది..

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలో సివిల్ సప్లైస్ సంస్థలో జరుగుతున్న అక్రమాల వ్యవహారం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. శాఖలో అధికారుల కంటే ఔట్సోర్సింగ్ సిబ్బందిదే ఆధిపత్యం కొనసాగుతుందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. సాధారణంగా అధికారుల పర్యవేక్షణలో ఉండాల్సిన కీలక ఫైళ్లు, రికార్డులు, లెక్కల నిర్వహణ కూడా ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే ఉండటం అనుమానాలకు తావిస్తోంది.శాఖలోని పలు కీలక రికార్డులు, ఫైళ్ల నియంత్రణ, లెక్కల సర్దుబాట్లు వంటి అంశాలను అధికారులకన్నా ఔట్సోర్సింగ్ సిబ్బందే నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి వల్ల అక్రమాలకు అవకాశం ఏర్పడుతోందని శాఖ వర్గాలు చెబుతున్నాయి.

2లో..



2లో..

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**కలెక్టర్ బి .చంద్రశేఖర్**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. మార్చి 10**

అన్ని వర్గాల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక కార్యక్రమం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ



2వ పేజీలో..

# ఓవర్‌టేక్ వివాదం

## నల్గొండ ఫ్లైఓవర్ వద్ద లారీ ఢీకొని ఇద్దరు బస్సు డ్రైవర్లు మృతి

మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 10**

నార్కెట్పల్లి లోని నల్గొండ ఎక్స్ రోడ్ ఫ్లైఓవర్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘటనలో ఇద్దరు బస్సు డ్రైవర్లు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్ నుంచి కాకినాడ వైపు వెళ్తున్న మోజో ట్రావెల్స్ బస్సు (ఎన్ ఎల్ 02 3119) మరియు గుజరాత్ రాష్ట్రంలోని కచ్ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ (జీజే 16 ఏ డబ్ల్యూ 5757) ఒకదానిని ఒకటి ఓవర్‌టేక్ చేసే సమయంలో స్వల్పంగా





2లో..

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**కోదాడ, మార్చి 10,ప్రభాతవార్త:**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి

## తెర వెనుక ఉన్నది ఎవరో...?

### మొదటి పేజీ తరువాయి..

**భోగస్ రైతుల సృష్టిపై అనుమానాలు..**

ఇటీవల భోగస్ రైతుల పేర్లతో రికార్డుల్లో మార్పులు చేసి ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు జరిగినట్లు ఫిర్యాదులు సివిల్ సప్లైస్ కమిషనర్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఈ అంశంపై విజిలెన్స్ విభాగం విచారణ జరిపినట్లు తెలిసింది. అయితే ఆ నివేదిక బయటకు రానీయకుండా కొందరు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**రీ కన్సిలేషన్ పేరుతో అక్రమ వసూళ్లు?**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగిసిన తర్వాత లెక్కల సర్దుబాటు పేరుతో రీ కన్సిలేషన్ ప్రక్రియను చూపిస్తూ కొందరు మధ్యవర్తుల ద్వారా వసూళ్లు జరుగుతున్నాయన్న చర్చ శాఖలో జరుగుతోంది. దీంతో ఈ వ్యవహారం మరింత అనుమానాలకు దారితీస్తోంది.

**వలిగొండ ఘటనతో బయటపడిన బాగోతం...**

గత వానకాలం సీజన్‌లో వలిగొండ మండలంలోని ఒక ధాన్యం కొనుగోలు కేంద్రంలో అసలు ధాన్యం రాకపోయినా వచ్చినట్లు చూపించి భోగస్ రైతుల పేర్లతో రికార్డులు సృష్టించిన ఘటన జిల్లాలో సంచలనం రేపింది. ఈ ఘటనలో లక్షల రూపాయలు అక్రమంగా కొంతమంది వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదు అయ్యాయి. ఈ సంఘటనపై విజిలెన్స్ శాఖ కూపీ లాగడంతో జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లైస్ సంస్థలో పనిచేసే కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. గత దశాబ్ద కాలంగా జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై సంస్థలో పని చేసే ఔట్సోర్సింగ్ సిబ్బందిలో ఒక్కరు ఆ శాఖ నిర్వహణ కీలక ఫైళ్ళని తను చూస్తూ రెగ్యులర్ ఉద్యోగుల పైన పెత్తనం చెలాయించే స్థాయిలో వ్యవహరిస్తున్న తీరు పట్ల శాఖలో పనిచేసే సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా సివిల్ సప్లై సంస్థ అధికారి అనుమతులు లేకుండానే ట్రక్ షీట్ల ల్లో పొందుపరిచిన రైతుల పేర్లకు బదులు పేమెంట్ చెల్లింపులు ఆన్లైన్ రికార్డులో సైతం మార్పులు చేర్పులు చేసిన విధానంపై అనేక ఆరోపణలు అప్పట్లోనే వెలువెత్తాయి .వరుసగా మూడు సీజన్ల నుంచి ఔట్సోర్సింగ్ సిబ్బంది పనితీరుపై ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్న సంఘటనపై సమగ్రమైన చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశించిన విచారణ నివేదికను తప్పుదారి పట్టించారన్న గుసగుసలు వినబడుతున్నాయి.

**మిల్లర్ల, కేంద్ర నిర్వాహకులతో చేతులు?...**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల, కొంతమంది మిల్లర్లతో కలిసి ప్రభుత్వానికి నష్టం కలిగేలా సివిల్ సప్లై సంస్థలో ఔట్సోర్సింగ్ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న సదరు వ్యక్తి అక్రమ దందా నడిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ప్రతిష్టాత్మక ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొందరు వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిజాయితీగా ఎప్పటికప్పుడు సీఎంఆర్ ను ప్రభుత్వానికి ఎగుమతి చేస్తున్న కొంతమంది మిల్లర్లు సైతం సదరు ఔట్సోర్సింగ్ సిబ్బంది వ్యవహరించే తీరుపై విసిగి వేసారి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. సివిల్ సప్లై సంస్థ ప్రతిష్టకు మరకలు అంటిస్తున్న సదరు సిబ్బందిపై కొరడా జల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**లోతైన విచారణకు ఆదేశాలు..**

ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణకు ఆదేశించినట్లు సమాచారం. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. లోతైన విచారణ జరిగితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు అధికార యంత్రాంగం సన్నద్ధం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించేందుకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ రూపొందించామని, దాని ప్రకారం జూన్ 12 వరకు జరిగే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లాల అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సీఎస్ పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఈ నెల 12న నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ శిక్షణలో పది ముఖ్య థీమ్‌లపై ప్రజాప్రతినిధులకు వివరాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు బాధ్యత తీసుకుని సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డీఎంహెచ్‌వో మనోహర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

భాగస్వాములు అయ్యేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొదటి 15 రోజులు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ చేపట్టాలి , అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టాలి. సమస్యలు లేని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందుకు గ్రామ వార్డు సభ్యులు, కౌన్సిలర్లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని పారిశుధ్య సమస్యలు, ఇతర సమస్యలపై సమీక్షించుకోవాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించాలని, ఇందుకు ఎంపీడీవోలు ,తహసిల్దారులు ముందుగానే నివేదిక సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు ఎక్కడైనా చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలోని డంపింగ్ యార్డులు, పార్కులను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఇతర సంస్థలలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ చెప్పారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థంగా చేరవేయడానికి 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. నకిరేకల్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించనున్నామని వెల్లడించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "సురక్షి తంగా చేరుకోండి", యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ తరఫున కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతినిత్యం అనేక మంది మరణిస్తున్నారని, 2024లో జిల్లాలో 400 రోడ్డు ప్రమాదాలు జరిగితే 2025లో దానిని 360కు తగ్గించామని, ఇందులో 50 శాతం 2 వీలర్ పై వెళ్తున్న వారే చనిపోయారని, అది 90!! హెల్మెట్ లేనందువల్లే చనిపోయారన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మన రక్షణమన బాధ్యత అని అన్నారు. నల్గొండ జిల్లాలో 2023లో 59 బ్లాక్ స్పాట్స్ గుర్తించగా 2025 నాటికివాటిని 31 తగ్గించామని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెంటనే గ్రామ స్థాయిలో రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న రహదారులు, రోడ్డు ప్రమాదాల విషయాలపై చర్చించాలన్నారు. గంజాయి నివారించడంలో పూర్తి సహకారం అందించాలని, గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే తక్షణమే 8712670266 నంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని, గత సంవత్సరం జిల్లాలో 53 గంజాయి కేసులు నమోదు చేశామని తెలిపారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించగా, అంతకు ముందు వైద్య ఆరోగ్య, వ్యవసాయం ,గ్రామీణభివృద్ధి, మెప్మా, హౌసింగ్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టనున్న కార్యక్రమాలు, ప్రజలకు కల్పించే లబ్ది అవగాహనపై వివరించారు. ఈ సమా వేశానికి నకిరికల్, చిట్యాల మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యుల్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, ప్రత్యేక అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## ఓవర్‌టేక్ వివాదం..

### మొదటి పేజీ తరువాయి..



తగిలాయి. దీంతో రెండు వాహనాల డ్రైవర్లు ఫ్లైఓవర్ పక్కన వాహనాలను ఆపి వాగ్వాదం చేస్తూ ఉన్నారు .అదే సమయంలో హైదరాబాద్ నుంచి కాకినాడ వైపు వెళ్తున్న మరో మోజో ట్రావెల్స్ బస్సు (ఎన్ ఎల్ 02 3126) అక్కడికి చేరుకుంది. ఆ బస్సు డ్రైవర్లు పస్తం శ్రీనివాస్, చిట్టి కేనా బంగారయ్య కూడా అక్కడికి వచ్చి వారితో మాట్లాడుతున్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వస్తున్న లారీ (ఏ పి 31 టీ హెచ్ 1289) అతివేగంగా వచ్చి ముందుగా నిలిపి ఉన్న గుజరాత్ లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ఢీకొన్న ప్రభావంతో వాహనాల మధ్యలో ఉన్న నలుగురు వ్యక్తులు వాహనాల మధ్య ఇరుక్కుపోయారు. ఈ ప్రమాదంలో రెండవ బస్సు డ్రైవర్లు శ్రీనివాస్ (30) మరియు బంగారయ్య (45) అక్కడికక్కడే మృతి చెందగా, మొదటి బస్సు క్లీనర్ సురేష్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న వెంటనే నార్కెట్‌పల్లి సీఐ, ఎస్సై పి. విష్ణుమూర్తి, చిట్యాల ఎస్ఐ పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన మూడు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా క్లియర్ చేశారు. ఈ ఘటనపై నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..



సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్, వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో 70 శాతం మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయాలను ను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక వడ్డీ ఆశచూపి..రూ.కోట్లు కొట్టేసి..

## పోలీసుల అదుపులో జాస్తోండాకు చెందిన వ్యక్తి

**డిండి, మార్చి 10, ప్రభాతవార్త,** ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి నుంచి ఓ మోసగాడు దాదాపు రూ.100 కోట్లు వసూలు చేసినట్లు తెలిసిం ది. అధిక వడ్డీ ఆశచూపి పేద గిరిజనుల నుంచి భారీగా డబ్బులు తీసుకున్న ఆ మోసగాడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తు న్నట్లు సమాచారం. పీఏపల్లి మండలం పలుగుతం డాకు చెందిన బాలాజీనాయక్ ఉదంతం మరువక ముందే.. డిండి మండలం జాల్ తండాకుచెందిన భీమానాయక్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రూ.10 నుంచి రూ.16 వడ్డీ ఇస్తానని మోసం చేసిన భీమానాయకన్ను శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

### బాలాజీనాయక్ బాటలోనే భీమానాయక్.

గత ఏడాది పీఏపల్లి మండలం పలుగుతండాకు చెందిన బాలాజీనాయక్ అధిక వడ్డీ ఆశచూపి ప్రజల నుంచి పెద్ద మొత్తంలో దండుకున్నాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు రంగారెడ్డి జిల్లా లోనూ రూ.వందల కోట్లు వసూలు చేశాడు. డబ్బు లను తిరిగి ఇవ్వకుండా మోసం చేయడంతో అప్పట్లో పలుగుతండా గ్రామస్తులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. పోలీసులు అతన్ని పట్టుకున్నా ప్రజలు ఎవరూ ఫిర్యాదు చేయలేదని, మూడు నెల ల్లో ప్రజలకు డబ్బును తిరిగి చెల్లిస్తానని చెప్పాడన్న సాకుతో మొదట్లో పోలీసులు అతడిని వదిలేశారు. ఆ తరువాత బాలాజీనాయక్ తమ డబ్బులు ఇవ్వడం లేదని పలుగుతండాకు చెందిన సరియా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ తరువాత లోక్యా అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో పోలీసులు బాలాజీనాయ కన్ను అరెస్టు చేశారు. బాలాజీనాయక్ తరహాలోనే ప్రస్తుతం దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాల గూడ నియోజకవర్గాల్లో ప్రజల నుంచి భీమా నాయక్ డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. భీమానాయక్ గతంలో బాలాజీనాయక్ తో కలిసి పని చేసినట్లు సమాచారం. మొదట్లో ఇద్దరూ కలిసి పనిచేయగా, ఆ తరువాత భీమానాయక్ సొంతం గా దందాకు దిగినట్లు తెలిసింది.

### 300 మంది వరకు బాధితులు

జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో భీమా నాయక్ బాధితులు 300 మంది వరకు ఉన్నట్లు తెలిసింది. రూ.10 నుంచి రూ.16ల వరకు వడ్డీ ఇస్తానని నమ్మబలికి ప్రజల నుంచి రూ.వందల కోట్లు వసూలు చేశాడన్న చర్చ జరుగుతోంది. ముందుగా తెలిసిన వారి నుం చి డబ్బులు తీసుకుని, ప్రతీనెలా అధిక వడ్డీ చెల్లించాడు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా గ్రామం, మండలం, ఇతర నియోజకవర్గాలకు వ్యాపించింది. దీంతో అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ముఖ్యంగా గిరిజనులు పెద్ద మొత్తం లో భీమానాయకు డబ్బు ఇచ్చినట్లు సమా చారం. ఇప్పుడు తాము ఇచ్చిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని అడుగుతుంటే తప్పించు కొని తిరుగుతుండటంతో ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

# నార్కెట్‌పల్లిలో ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం ప్రారంభం

## సర్పంచ్ భరత్ కుమార్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 10** నార్కెట్‌పల్లిలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ జర్రిపోతుల భరత్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 8వ విడత ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఈ నెల మార్చి 10 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు కొనసాగనుంది. కార్యక్రమం ప్రారంభమైన తొలి రోజున నార్కెట్‌పల్లిలో మొత్తం 97 పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. అందులో 9 గౌ జాతి పశువులు, 88 గేదె జాతి పశువులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎ. రవి, అమ్మనబోలు పశువైద్యుడు డాక్టర్ భార్గవ సంతోష్, వీఎల్ఓ చింతా



యాదయ్య, ఎల్ఎస్ఏ రియాజ్, అటెండర్ రియాజ్, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు పశుపోషకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధి కారి డాక్టర్ ఎ. రవి మాట్లాడుతూ మండలంలోని అన్ని పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

# గవర్నర్ చేతుల మీదుగా ఆపదమిత్ర ప్రశంస పత్రం అందుకున్న ఎంజీయూ విద్యార్థులు

## డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణలో ప్రతిభ కనబర్చిన యువవాలంటీర్లు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 10** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంకు చెందిన విద్యార్థులు యువ ఆపదమిత్ర వాలంటీర్స్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొని ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం హైదరాబాద్లోని ఓస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఆర్ సి యు ఈ ఎస్ ఓయూ కేంద్రంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 4, 2026 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణలో ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ప్రథమ చికిత్స అందించడం, రక్షణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాయోగికంగా శిక్షణ అందించారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. క్యాంపును పూర్తి చేసి తిరిగి వచ్చిన విద్యార్థులను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదమిత్ర కార్యక్రమం సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి యువత ముందుకు రావాలని సూచించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన ఎం.ఏ తెలుగు విద్యార్థులు పి. నవీన్, షేక్ నాగుల్ మీరా,ఎం.ఏ ఇంగ్లీష్ విద్యార్థి ఎల్. ఉదయ్ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్

**కట్టంగూర్, మార్చి 10, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మెడికల్ క్యాంప్‌లో గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశామని దాదాపు 260 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం, జ్వరం వంటి వ్యాధులపై వైద్యులు పరీక్షలు చేసి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, పిహెచ్ .సి వైద్య సిబ్బంది, భూదేవి, ఆశా వర్కర్లు కవిటి వెంకటమ్మ, గాజుల శ్రీదేవి, గడగోజు సుజాత, శోభ, వర్డ్ మెంబెర్స్ ఏనుగు సైదులు, పుల్కరం శ్రీను, కళ్ళెం నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## విద్యుత్ ఘాతానికి 23 గొర్రెలు మృతి

**మునగాల ,మార్చి 10, ప్రభాతవార్త :**



విద్యుత్ ఘాతానికి 23 గోరెల మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొక్కిరేణిలో చోటు చేసుకుంది. బాధితుడు చింత కాయల అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే మేత మేపేందుకు అడవికి వెళ్ళిన క్రమంలో గొర్రెలను నీటిని తాపేందుకు సమీప చెరువు కు వెళ్లగా అప్పటికే చెరువులో వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్ నీళ్లలో పడి చెరువు నీటిలో విద్యుత్ సరఫరా అవుతుండగా మంచినీళ్లు తాగుతున్న 23 గొర్రెలు విద్యుత్ శాఖకు గురై మృతి చెందినట్లు తెలిపారు. మరణించిన గొర్రెల విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని గొర్రెల కాపరి అరుణ్ కుమార్ విలపిస్తూ తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పాఠశాల విద్యార్థుల కొరకు వార్డు సభ్యురాలు ఐతగోని సైదమ్మ చొరవ

**కట్టంగూర్ మార్చి 10, ప్రభాతవార్త,**



పాఠశాల విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వార్డు సభ్యురాలు చొరవ తీసుకుని ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పదో వార్డు సభ్యురాలు ఐతగోని సైదమ్మ మండల కేంద్రంలోని హైస్కూల్ రహదారిలో వాహనాలు వేగంగా వస్తుండటంతో గమనించి విద్యార్థులకు ఇబ్బంది కలగవద్దన్న సదుద్దేశంతో స్పీడ్ బ్రేకర్లను వేయించారు. ఈ రోడ్డు గుండా నల్లగొండకు వెళ్లే దారి ఉండడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు భారీగా వెళుతుంటాయి. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యురాలు ఐతగోని సైదమ్మ చొరవను అభినందించారు.

# పోస్టర్ ఆవిష్కరణ

**నార్కట్ పల్లి ప్రభాత వార్త మార్చి 10**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సి/ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రి.నెం.2409/90) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రీజియన్ జనరల్ బాడీ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం నార్కట్‌పల్లి డిపో గేటు వద్ద ఆవిష్కరించారు. ఈ సమావేశం మార్చి 16 సోమవారం ఉదయం 10 గంటలకు మామిడాల మండలంలోని కడియం రమేష్ వ్యవసాయ క్షేత్రంలో జరగనుంది.కార్యక్రమంలో రీజియన్ సహాయ కార్యదర్శి వంటెపాక అనిల్ కుమార్, డిపో కార్యదర్శి ఎల్.వి. గోపాల్, డిపో అధ్యక్షుడు బి. రామచందర్, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, ట్రెజరర్ కార్తీక్, రీజినల్ డెలిగేట్ సుజాత పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# పక్కాగా ప్రజాపాలన అమలు చేయాలి

**పెద్దవూర మార్చి 10 ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మెండె ముత్యాలు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నాగార్జున సాగర్ నియోజక వర్గ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,, కాంగ్రెస్ జిల్లా నాయకులు శిరసనగండ్ల లక్ష్మీనరసింహారావు ఆదేశాలతో మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలోని రోడ్డన్నింటినీ శుభ్రపర్చాలని, డ్రైనేజీల్లో ఎప్పటికప్పుడు పూడిక తొలగించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు వెంట గల పెంట కుప్పలను గమనించి వీటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. మంచినీటి సమస్య, వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నాగార్జున సాగర్ నియోజక వర్గ శాసన సభ్యులు గౌ "శ్రీ కుందూరు జై వీర్ రెడ్డి గారు మరియు మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శిరసనగండ్ల లక్ష్మీనరసింహారావు గార్ల ఆదేశాలతో తుంగతుర్తి



గ్రామపంచాయితీ లో రోడ్లు మరియు డ్రైనేజీ లను శుభ్రంచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి, వార్డు సభ్యులు నడ్డి సాంబయ్య, ఇరుమాది సరిత నర్సి రెడ్డి, జూపల్లి నిరోష కొటేష్, బుర్రి నాగలక్ష్మిమధు, నడ్డి నరేష్, గ్రామపెద్దలు ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి, ఇరుమాది వెంకట్ రెడ్డి,యాదగిరి, జూపల్లి వెంకన్న, వెంకట్ రెడ్డి, సాలయ్య రామకృష్ణ, కిరణ్, సత్తయ్య, కృష్ణ ,సోమయ్య చారి,జగన్,శ్రీను పాల్గొన్నారు.




## నాణ్యమైన విద్యుత్ అందిస్తాం: డి ఈ




**త్రిపురారం, మార్చి 10, ప్రభాతవార్త:.**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ ద్వారా అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే తమ లక్ష్యమని మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసాచారి అన్నారు. విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో గా భాగంగా మంగళవారం మండలంలోని రాగడప గ్రామంలో మారెమ్మ గుడి వద్ద గల 33 కెవి లైన్ పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. వికెట్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. అదేవిధంగా బడాయి గడ్డ, డొంక తండా, వస్రా ం తండా గ్రామపంచాయతీలో పాటు ఇతర గ్రామాలను సందర్శించి పలు సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఆయా గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఇంజనీర్ రవీందర్ రెడ్డి, మండల సహాయ ఇంజనీర్ అ డావత్ బాలునాయక్, ఉప ఇంజనీర్ పవన్ కుమార్, లై న్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, లైన్ మె న్ మోతిలాల్ నాయక్ తదితరులున్నారు.

## నానో యూరియా ద్వారా మంచి ఫలితాలు



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:**

యూరియా సరైన సమయంలో అందుబాటులో లేకపోతే నానో యూరియా స్ప్రే చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని హాలియా ఏడీఏ సరిత, కీటక శాస్త్రవేత్త డాక్టర్ రాములమ్మ అన్నారు. మంగళవారం అనుముల రైతు వేదికలో సేంద్రియ వ్యవసాయం, నానో ఎరువుల వాడకం, ఆయిల్ ఫామ్ పంటల సాగు, కిచెన్ గార్డెనింగ్ మీద రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక మోతాదులో యూరియా వినియోగం వల్ల పురుగులు, తెగుళ్ల పెరగడంతో పాటు నేల, నీరు, వాతావరణం కాలుష్యం అవుతుందని దాని ప్రభావం మనుషుల ఆరోగ్యం పై కూడా పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు నానో యూరియా స్ప్రే చేసుకోవాలని సూచించారు. నానో ఎరువుల వినియోగం వల్ల రైతుల ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయానికి శాస్త్రీయత జోడించినట్లయితే మంచి దిగుబడులు పొందవచ్చు అని రసాయన రహిత వ్యవసాయం మీద రైతుల దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యాన పంటల శాస్త్రవేత్త డాక్టర్ బిందు, ఏటిఎంఏ వైస్ చైర్మన్ వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి వెంకన్న, ఏటీఎంఏ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:**



భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి ఫూలే జీవితం స్ఫూర్తిదాయకమని ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. పూలే 129వ వర్ధంతి కార్యక్రమాన్ని అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రీబాయి ఫూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తాడిత, పీడిత, అణగారిన వర్గాల మహిళల విద్యాభివృద్ధి కోసం, మహిళల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు, రాత్రి పూట బడులు ఏర్పాటు చేసి మహిళలు, పురుషులు కులమతాలకు అతీతంగా చదువుకోవాలని, చదువు అందరి హక్కు అని, అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని తన జీవితాంతం మహిళల విద్యాభివృద్ధికి, సామాజిక చైతన్యానికి ఎనలేని కృషి చేసిన గొప్ప మానవతావాది, దార్శనికత కలిగిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్లు మేగావత్ మంగ్యా నాయక్, మేగావత్ హథీరామ్, వార్డు సభ్యురాలు మేగావత్ ఛాయా భాయి, యడవెల్లి సునీత, కమలా ,ధ్వాళీ, సోనీ, శారదా, ధరావత్ దివ్య, శీలా, నేహా శాన్వి ప్రియ, తేజస్విని పాల్గొన్నారు.

## అమెరికా, ఇజ్రాయిల్ దాడులను తక్షణమే నిలిపివేయాలి




**హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:**

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను తక్షణమే నిలిపివేయాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కొనసాగిస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని హాలియా అంబేద్కర్ విగ్రహం వద్దని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచాన్ని యుద్ధ వాతావరణంలోకి నెట్టే విధంగా జరుగుతున్న ఈ చర్యలు శాంతి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం మని, బలవంతపు దాడులు చేసి సమస్యలను పరిష్కరించాలనే విధానం అంతర్జాతీయ న్యాయానికి కూడా విరుద్ధంమన్నారు. ఈ దాడుల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడటమే కాకుండా మధ్యప్రాచ్య ప్రాంతం మొత్తం అస్థిరతకు గురవుతోందనీ ప్రపంచ దేశాలు శాంతి, సహజీవనం కోసం కలిసి పనిచేయాల్సి న సమయంలో అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు యుద్ధోన్మాదానికి దిగడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమ న్నారు. అంతర్జాతీయ సమస్యలు యుద్ధాల ద్వారా కాదు, చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించాలనీ కాబట్టి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు వెంటనే ఇరాన్‌పై జరుగుతున్న దాడులను నిలిపివేసి శాంతి చర్చలకు ముందుకు రావాలన్నారు. ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థలు వెంటనే జోక్యం చేసుకోవాలని, యుద్ధం కాదు.. శాంతే పరిష్కారంన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్, డివిజన్ అధ్యక్షులు నల్లవెల్లి జగదీష్ , నాగరాజు వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి10**

నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల మరియు జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో హెడ్ కుక్ మరియు సహాయ వంటమనిషి గా చేసేందుకు మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి లావూరి వెంకన్న నాయక్ తెలిపారు. హెడ్ కుక్ ప వంటమనిషి ఏడవ తరగతి అర్హత కలిగి 40 సంవత్సరాల లోపు వయసు గల నిడమనూరు మండలానికి సంబంధించిన స్థానిక అభ్యర్థులు 14 తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇట్టిదరఖాస్తులను ఎం. ఈ. ఓ. ఆఫీస్ నిడమనూరు నందు సమర్పించగలరని కోరారు. పూర్తి వివరాలకు సెల్.నెంబర్. 7993354872కు సంప్రదించాలని తెలిపారు.

## చిన్నారులు ఉపాధ్యాయులైన వేళ

**పెద్దవూర, మార్చి 15 ప్రభాతవార్త**



చింతపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. చిన్నారులు తమకు ఇచ్చిన పాత్రలను పోషించారు మండల విద్యాధికారి తరి రాము, సి ఆర్ పి ఎస్ వెంకటయ్య హాజరైనారు.. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ధనుంజయ, , ఉపాధ్యాయులు శ్రీ వేలాంగిని రెడ్డి, శ్రీమతి సంధ్య, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ శ్రీమతి వెంకటమ్మ హాజరైనారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా వి. హవిల, ఎంఈఓ గా కె. లిఖిత, హెచ్ఎం గా డి. సుశాంత్, పిఈటిగా పి.దీపక్, ఉపాధ్యాయులుగా రమ్య,సాత్విక, అమూల్య, వర్షిని, లకిత, సఫాన మరియు అర్జున్ పాల్గొన్నారు..

## విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 10:**



అనుముల మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానందరెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కొత్తపల్లి పాఠశాలల విద్యార్థులకి తిథి భోజనం మంగళవారం ఏర్పాటు చేశారు. పాఠశాలను మరింత అభివృ ద్ధి పథంలో నడిపించ డానికి, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లోక్యనాథ్, వెంకన్న, పాఠశాల బృందం, చింతల వెంకటేశ్వర్లు సైదులు కురుమారెడ్డి రామకృష్ణ వాణి దివ్యవాణి కృష్ణవేణి బూడిద ఏసు కనకరాజు కొండలు కార్యదర్శి రియాజ్, ఏ ఏ పి సి చైర్మన్ గౌతమి ,నరేష్, ఉప సర్పంచ్ గోవర్ధన్, వార్డు మెంబెర్స్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటతో నిత్య ఆదాయం

## జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి

**మర్రిగూడ, మార్చి 10, ప్రభాతవార్త :**

ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేస్తే రైతుల ఆర్థిక స్థితిగతులు మెర్గుపడుతా యని మునుగోడు నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మర్రిగూడలో రైతు వేదిక నందు, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అద్వర్యంలో, ఉద్యాన శాఖ వారి సహకారం తో,ఆయిల్ పామ్ సాగుపై .. సమావేశా న్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం లోని పామ్ ఆయిల్ రైతులు పాల్గొన్నారు. సమావేశంలో నల్లగొండ డి హెచ్ ఎస్ ఓ సుభాషిణి పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతు కేవలం ఆయిల్ పంటకు ఒక ఎకరానికి సుమారుగా రూ. లక్ష యాభైవేల నికర ఆదాయం పొంద వచ్చుని తెలిపారు. మొక్క నాటిన నుండి మూడు సంవత్సరాల తర్వాత కాపు ప్రారంభం అయి 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, అంతేకాకుండా, అంతర పంటలు కోకో, వక్క సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇతర పంటలైన వరి, ప్రత్తి, బత్తాయి కంటే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అధిక ఆదాయం పొందే పంట కేవలం ఆయిల్ పామ్ మాత్రమే అని సూచించారు. నల్గొండ జిల్లా అనుముల మండలంలోని కొత్తలూరు గ్రామంలో , పామ్



ఆయిల్ ఫ్యాక్టరీ పనులు జరుగుతున్నాయని,అతి త్వరలో ప్రారంభిస్తామని కంపెనీ వారు చెప్పారు. రైతులు మొక్కలు నాటుకునే సమయంలో బై బ్యాక్ పాలసీ అగ్రిమెంట్ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పతంజలి కంపెనీ గెలలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సమావేశానికి హాజరైన పతంజలి డిజిఎం యాదగిరి మాట్లాడుతూ, త్వరలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ అనుముల మండలం, కొత్తలూరుయాచారం శివారులో నిర్మిస్తున్నామని గెలల కొనుగోలు విషయం లో ఎవరు కూడా అపోహలు పెట్టుకోకుండా అందరూ పామ్ ఆయిల్ సాగుని విస్తరించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క సాంకేతిక సమావేశాన్ని పతంజలి జిల్లా మేనేజర్ డా. మధుసూదన్ రెడ్డి రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు కల్పిస్తున్న ప్రోత్సాహకాల గురించి,బిందు సేద్యం సబ్సిడీ దానితో పాటు మొక్కల పై ఇస్తున్న సబ్సిడీ గురించి మునుగోడు హార్టికల్చర్ ఆఫీసర్ విద్యాసాగర్ గ రైతులకు వివరించారు. ప్రతి ఎకరానికి సబ్సిడీ ద్వారా రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా ప్రభుత్వం అందిస్తోంది అని చెప్పారు. రైతులు ప్రభుత్వ సబ్సిడిలను వినియోగించుకొని పామ్ ఆయిల్ సాగుకు ముందుకు రావాలని తెలిపారు. ఆయిల్ పామ్ కి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది అని, ఇంకో 10 సంవత్సరాలలో పామ్ ఆయిల్ గెలల ధర రూ. 40,000 వరకు వెళ్తుందని, కేవలం ఈ ఒక్క పంటకే భవిష్యత్ బాగా ఉంది అని, రైతులు ఇప్పటికైనా ఆయిల్ పామ్ ని నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మునుగోడు నియోజకవర్గ ఏడిఏ వేణుగోపాల్ మాట్లాడుతూపామ్ ఆయిల్ పంటలో వేసుకోవాల్సిన అంతర పంటల గురించి రైతులకి అవగాహన కల్పించారు. జిల్లా సొసైటీ ప్రెసిడెంట్ గురువారెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు కూలీల సమస్య ఉండదు మరియు ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి నష్టం ఉండదు అని, నీటి వసతి ఉన్న ప్రతి రైతు పామ్ ఆయిల్ పంటను వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి రీ.సుభాషిణి గారు, పతంజలి డీజీఎం యాదగిరి, మునుగోడు నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి రావుల విద్యాసాగర్, వ్యవసాయ అధికారి సుహాస్, పతంజలి జిల్లా మేనేజర్ డా++ మధుసూదన్ రెడ్డి, నర్రా రవీందర్ రెడ్డి,రైతులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొంపెల్లి శంకరయ్యకు నివాళి

**చండూరు,మార్చి10,పభాతవార్త:**



చండూరు మున్సిపల్‌లో గల 9వ వార్డులో కొంపెల్లి శంకరయ్య మరణించగా,చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవకుమార్‌గౌడ్ సూచన మేరకు మంగళవారం గౌడ కుటుంబ సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో శంకరయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.పరామర్శించిన వారిలో గౌడ సంఘం కమిటీ సభ్యులు గౌరవాధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మొగుదాల శేఖర్‌గౌడ్, కోశాధికారి బొల్లెపల్లి రాజుగౌడ్,గౌరవ సలహాదారులు పాలకురి కిరణ్‌గౌడ్,బొమ్మగోని కృష్ణయ్యగౌడ్,తాందారి రవిగౌడ్,పాలకూర జంగయ్యగౌడ్,కొంపెల్లి అచ్చాల్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పదవ విద్యార్థుల వీడ్కోలు సమావేశం





**చండూరు,మార్చి10,పభాతవార్త:**

చండూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.కోటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి పూర్తి స్థాయిలో కృషిచేసినట్లయితే ఉత్తమ ఫలితాలు వస్తాయని చెప్పారు.మండల విద్యాధికారి ఊటుకూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రమకు పదవ తరగతి ఫలితాలు గీటురాయిగా నిలుస్తాయని అన్నారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, కానుకలు అందజేసి పదవ తరగతి విద్యార్థులకు,9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి మ్మ,బి. సైదులు,సతీశ్,గిరి,జి.కరుణాకర్‌రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అకమ్ర నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు



**కొండమల్లేపల్లి,మార్చి10,ప్రభాతార్త:**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అకమ్ర నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.మంగళవారం కేశ్యతండా గ్రామపంచాయతీలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటుసులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణాలు చేపట్టేవారు గ్రామపంచాయతీ అనుమతులు తీసుకున్న తర్వాత మాత్రమే నిర్మాణాలు చేపట్టాలన్నారు.లేనిపక్షంలో అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని అన్నారు.అలాగే కేశ్య తండాలో గ్రామపంచాయతీ వెంచర్లు ప్రభుత్వ నిభంధనలు పాటించకుండా,గ్రామపంచాయతీకి రావలసిన 10శాతంల్యాండ్ తీయని వెంచర్లపట్ల కఠిన నిర్ణయాలు తీసుకుంటామని సర్పంచ్ రాజునాయక్,సెక్రటరీ వెంకటయ్య హెచ్చరించారు.

## నందికొండలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని మరచిన అధికార యంత్రాంగం

**నాగార్జునసాగర్: ప్రభాతవార్త మార్చి 10**



నందికొండ మున్సిపాలిటీ పరిధిలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను మరచిన అధికార యంత్రాంగం. మహనీయుల జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్న క్షేత్రస్థాయిలో నిర్వహించకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు మరియు నాయకుల మధ్య ఉన్న సమన్వయ లోపం ఆధిపత్య ధోరణితో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం అధికారుల బాధ్యత రాహిత్యాన్ని సూచిస్తుంది.భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి, ఆమె అన్ని వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే కులమత బేధాలు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి గొప్ప వ్యక్తి వర్ధంతిని నిర్వహించకపోవడం ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మునుగోడు వార్త

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా..సర్పంచ్



**మునుగోడు మార్చి 10 ప్రభాత వా**

ముునుగోడు లోని జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు. మంగళవారం పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సర్పంచ్ రమాదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలకు తన సొంత ఖర్చులతో మూడు బీరువాలు, ఆరు కార్పెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళల హక్కుల కోసం విశేష కృషి చేసిన గొప్ప మహనీయురాలు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఉన్నారు. తదనంతరం పాఠశాల తరఫున ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది కలిసి గ్రామ సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు, బాబురావు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు ప్రారంభం



**మర్రిగూడ, మార్చి 10, ప్రభాతవార్త :**

మర్రిగూడ మండలంలోని మర్రిగూడ,శివన్నగూడ గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలు కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా మర్రిగూడ గ్రామంలో 19 ఆ వులకు, 49 గేదెలకు, శివన్న గూడెం గ్రామంలో 37 ఆవులకు, 34 గేదెలకు ఉచిత గాలి కుంట టీకాలు వేయడం జరిగిందని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వచ్చే నెల వరకు ఉంటుందని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివన్న గూడెం సర్పంచ్ రాపోలు యాదగిరి, ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ,గ్రామ పెద్దలు, మర్రిగూడ వార్డు మెంబర్ చిర మోని అంజమ్మ,మండల పశు వైద్య అధికారి సురేందర్,శివన్నగూడెం పశువైద్యాధికారి ఏ యమున, వైద్య సిబ్బంది ఎల్లేష్, పసి యోద్దీన్,గోపాలమిత్ర సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన...

**చండూరు రూరల్ ,మార్చి10,పభాతవార్త:**

చండూరు మండలంలో గల బంగారుగడ్డ గ్రామంలో మంగళవారం ఐదు లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుంకరి చెన్నయ్య గౌడ్,తుమ్మలపల్లి దేవస్థాన ఆలయకమిటీ డైరెక్టర్ బోయపల్లి రాములుగౌడ్,సుంకరి నరసింహ గౌడ్,కొండ్రెడ్డి నరసింహ,యూసుఫ్,మోగుదాల లింగస్వామి,బేరే రామచంద్రం,ఆది యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ మెయిన్ సెంటర్లో ఘనంగా సావిత్రిబాయి పూలే 129 వర్ధంతి

**నకిరేకల్. ప్రభాతవార్త. మార్చి. 10**



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లో ప్రధాన కూడలిలో బహుజన మహాసభ బహుజన మహిళ సంగాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129 వర్ధంతి చెట్టు పల్లి కాశీ రామ్ బి ఎం ఎస్ జిల్లా కన్వీనర్ బొల్లి కొండ జ్యోతి బహుజన మహిళా సంఘం జిల్లా నాయకులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నకరికల్లు మండల సిఐ హరి బాబు బహుజన కమ్యూనిస్టు పార్టీ( బి సి పి) నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీల కోసం తాను విద్య నేర్చుకుని మహిళలకు చదువు నేర్పిన దేశంలోని మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్త్రీల హక్కుల కోసం ఉద్యమించారు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని అనేక సంఘ సంస్కరణలు చేపట్టడం జరిగింది ఈ దేశంలో మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పురుషాధిక్యత కు వ్యతిరేకంగా ఉద్యమించారుఏప్రిల్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణ మనలో కుల గణన చేపట్టాలని బీసీల హక్కుల కోసం వాటా కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి బహుజన బహుజన కార్మిక సంఘాల సమాఖ్య. బి ఎఫ్ టి యు జిల్లా నాయకులు పోరిండ్ల సైదులు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు దుర్గం సైదులు బహుజన మహిళ సంఘం డివిజన్ కన్వీనర్ చెట్టు పల్లి శశికళ మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చెరుకు వెంకటాద్రి జాతీయ యాదవ కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుగుడు రవి నాయి బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మేడిపల్లి సైదులు నకిరేకల్ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా గిరి ప్రసాద్ యాతాకుల శేఖర్ బహుజన నాయకులు కాడింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు




## ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ .ప్రభాతవార్త .మార్చి 10**



నకిరేకల్ పట్టణంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ విడత ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశుసంపద రైతుల ఆర్థికాభివృద్ధికి పశువుల ఆరోగ్యం అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమాన్ని ప్రతి పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించి, పశుసంపదను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి. స్పెషల్ ఆఫీసర్. డాక్టర్ కిరణ్, సిబ్బంది, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు పాదం .పన్నాల రాఘవరెడ్డి .లింగాల వెంకన్న. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పశుపోషక రైతులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త :**




విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్వరలో జరుగనున్న వార్షిక పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన మంగళవారం పరీక్ష సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదయ్యతో కలిసి అందజేసి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యంతో కష్టపడి చదివి తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఈదశ కీలకమని, క్రమశిక్షణతో చదువుతూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లీ భవాని, వార్డు సభ్యులు సిరిపంగి మధు, జాల సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు నీరజ, చంద్రయ్య, ఫాతిమా సుల్తాన, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వెంబావి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. పలువురు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమలోని ప్రతిభను కనబర్చారు. అధికారులు తరగతులను పర్యవేక్షించారు. ఈకార్యక్రమానికి సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ యాదమ్మ, అంగన్వాడీ టీచర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధం పనులు వేగవంతం

**చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య, ఉపసర్పంచ్ కొసనం శేఖర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని మురుగుకాల్వలు శుభ్రం చేసి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా స్వచ్ఛ గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపూరులో ఓవర్ హెడ్ ట్యాంక్, మురికి కాలువలు శుభ్రం

**చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:**



ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యామండలంలోని ఏపూరు గ్రామంలో సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, పాలకవర్గం సభ్యులు, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్, మురికి కాలువలను కూడా శుభ్రం చేసి మాట్లాడారు. మురికి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిబ్బందికి సూచిస్తూ, గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ చర్యతో గ్రామాల్లో ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేశగాని మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పరీక్ష పేడల పంపిణీ

**కట్టంగూర్, మార్చి 10, ప్రభాతవార్త,** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురుమర్తి లోని విద్యార్థిని, విద్యార్థు లకు పరీక్షలు రాయడానికి అవసరమైన వస్తువులు (పరీక్ష ప్యాడ్, స్టిక్ ఫైల్, వాటర్ బాటిల్, పెన్లు, పెన్సిల్, షార్పనర్, ఎరేజర్, స్కేల్స్ ) కురుమర్తికి చెందిన ఇంద్రకంటి అంజయ్య అందజేశారు.



## సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత




**కట్టంగూర్, మార్చి 10, ప్రభాతవార్త,** సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ముందుండాలని, ఎస్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నల్లగొండకు చెందిన పొట్టబత్తుల వెంకట నరసయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పొట్టబత్తుల శంకరయ్య వెంకటమ్మ దంపతుల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు, రోగులకు, బంధువులకు సుమారు 250 మందికి భోజన వసతి కల్పించడం సమాజ సేవలో భాగమే అన్నారు. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరం పనిచేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్, కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, సభ్యులు గోషిక ఉమాపతి, ఆకుల సోమేశ్వర్, బొడ్డుపల్లి వెంకన్న, జిల్లా అశోక్, చిట్టిపోలు మురళి, శ్యామల తుకారాం , వైద్య సిబ్బంది భూదేవి, ఆశ వర్కర్లు తవిటి వెంకటమ్మ, గాజుల శ్రీదేవి, గడగోజు సుజాత ఉన్నారు.

# విద్యార్థులకు మార్గదర్శి.. సాహిత్యానికి సేవకుడు బెల్లి యాదయ్య

**గ్రామీణ నేపథ్యం నుంచి విద్యా శిఖరాల దాకా ప్రస్థానం**
**బోధన, పరిశోధన, సాహిత్యంలో విశిష్ట కృషి**
**అనేక పురస్కారాలు, అవార్డులతో సాహిత్య సేవకు గుర్తింపు**
**ఆచార్యుడిగా పదోన్నతి పొందిన సందర్భంగా ప్రభాతవార్త ప్రత్యేక కథనం**



బెల్లి యాదయ్య, ప్రధానాచార్యులు, అసోసియేట్ ప్రొఫెసర్




**నల్గొండ . ప్రతినిధి ప్రభాతవార్త. మార్చి 10 : నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామంలో పుట్టి విద్య, సాహిత్య రంగాల్లో విశిష్ట కృషి చేస్తూ సమాజానికి సేవలందిస్తున్న విద్యావేత్త బెల్లి యాదయ్య. ఇటీవల ఆయనకు ఆచార్యుడు (ప్రొఫెసర్)గా పదోన్నతి లభించడం విద్యా రంగంలో ఆయన చేసిన దీర్ఘకాల సేవలకు గుర్తింపుగా నిలిచింది. ఉపాధ్యాయునిగా, పరిశోధకుడిగా, కవిగా, సామాజిక కార్యకర్తగా ఆయన చేసిన సేవలు విశేష గుర్తింపును పొందాయి. గ్రామీణ వాతావరణంలో జన్మించి విద్యా శిఖరాలను అధిరోహించి, ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచిన ఆయన జీవితం ఎంతో ప్రేరణాత్మకం. సాహిత్యం, విద్య, సమాజ సేవ - ఈ మూడు రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి బెల్లి యాదయ్యపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

### గ్రామం నుంచి విద్యా శిఖరాల దాకా..

1968 జూన్ 20న నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో చంద్రమ్మ, సాయిలు దంపతులకు బెల్లి యాదయ్య జన్మించారు. సాధారణ కుటుంబంలో పుట్టిన ఆయన చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్నారు. ప్రాథమిక విద్యను పాలెం గ్రామంలో పూర్తి చేసి, నోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం నల్లగొండలోని గీతా విజ్ఞాన ఆంధ్ర కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. తెలుగు సాహిత్యంపై ఉన్న ఆసక్తితో ఎం.ఏ. (తెలుగు)లో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అజంతా స్వప్నలిపి - ఒక పరిశీలన అంశంపై ఎం.ఫిల్ పూర్తి చేశారు. తరువాత నగ్నముని రచనలు - ఒక పరిశీలన అనే అంశంపై పిహెచ్.డి పూర్తి చేసి పరిశోధకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.

### బోధనలో మూడు దశాబ్దాల అనుభవం..

ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా నాలుగేళ్లు, ప్రైవేట్ లెక్చరర్‌గా ఆరేళ్లు పనిచేసిన అనంతరం ప్రభుత్వ సేవలో చేరారు. ప్రభుత్వ లెక్చరర్‌గా సుమారు 27 సంవత్సరాల బోధనానుభవం కలిగి ఉన్నారు. ప్రస్తుతం నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు, అసోసియేట్ ప్రొఫెసర్ (తెలుగు)గా విధులు నిర్వహిస్తున్నారు. విజ్ఞాన విద్యా మందిర్ నకిరేకల్, అభ్యుదయ గురుకుల పాఠశాల మూసీప్రాజెక్ట్, ఏ.వి.యం డిగ్రీ కళాశాల నకిరేకల్, కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడ, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) నల్లగొండ, శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగుల, నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్లగొండ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట వంటి పలు విద్యాసంస్థల్లో సేవలందించారు.

### నాడు ఎలిమెంటరీ టీచర్.. నేడు ఆచార్యుడిగా పదోన్నతి..

ఇటీవల కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు డా. బెల్లి యాదయ్యకు ఆచార్యుడు (ప్రొఫెసర్)గా పదోన్నతి లభించింది. ఎలిమెంటరీ టీచర్‌గా ప్రారంభమైన ఆయన బోధన ప్రయాణం నేడు ఆచార్య స్థాయికి చేరుకోవడం విద్యా రంగంలో ఆయన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### సాహిత్య రంగంలో విశిష్ట కృషి..

కవి, రచయితగా బెల్లి యాదయ్య తెలుగు సాహిత్యంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. వచన కవిత, గేయం, పద్యం, కథ, యాత్రారచన, జీవిత చరిత్ర, విమర్శ వంటి అనేక ప్రక్రియల్లో రచనలు చేశారు. నేను గొర్రెల కాస్తుంటాను, బోధివృక్షం, విభాజకం, తర్జుమా, మా ఊరు అట్లా లేదు, రెక్కల మనిషి, చదువుల కల, పిల్లలకేం కావాలి – పిల్లలేం కావాలి, కలవస్తే బాగుండును, పదార్థం వంటి పుస్తకాలు ఆయన రచనా ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి.

### అనేక అవార్డులు – గౌరవాలు..

సాహిత్యం, విద్యా రంగాల్లో చేసిన సేవలకు బెల్లి యాదయ్య అనేక పురస్కారాలు అందుకున్నారు. 1992లో మయూరి కళాసమితి రాష్ట్ర స్థాయి కవితా రచన పోటీలో ప్రథమ బహుమతి, 1994లో ఆంధ్రభాషాభూషణ స్వర్ణ పతకం, 1997లో రంజని కుందుర్తి అవార్డు, 2002లో జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డు, 2003లో నర్రా కోటయ్య స్వర్ణ పతకం వంటి గౌరవాలతో పాటు 2015లో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్నారు. అలాగే 2017లో కాళోజీ పురస్కారం, 2019లో విద్యా సేవారత్న పురస్కారం, జీవన సాఫల్య పురస్కారం, మల్లోజుల సదాశివుడు పురస్కారం, 2023లో జాషువా స్మారక కవితా పురస్కారం, 2024లో బెజవాడ గోపాలరెడ్డి పురస్కారం, ఉదారి నాగదాసు స్మారక పురస్కారం , 2025లో అలిశెట్టి ప్రభాకర్ స్మారక రాష్ట్ర పురస్కారం వంటి ఎన్నో అవార్డులు ఆయనకు లభించాయి.

### విద్యా – సామాజిక రంగాల్లో విశిష్ట సేవలు..

విద్యా రంగంలోనూ బెల్లి యాదయ్య పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో తెలుగు సబ్జెక్ట్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. ఇంటర్మీడియట్ బోర్డు, పాఠ్యపుస్తక రచన కమిటీలు, పాఠ్య ప్రణాళిక సంఘాల్లో సభ్యుడిగా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పర్యవేక్షణ బాధ్యతలు కూడా నిర్వ హించారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయంలో తెలుగు మరియు ప్రాచ్య భాషల పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

### సామాజిక సేవలో చురుకైన పాత్ర..

సాహిత్యంతో పాటు సామాజిక రంగంలో కూడా బెల్లి యాదయ్య చురుకుగా పనిచేశారు. తెలంగాణ రచయితల వేదికలో జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ సలహాదారుడిగా సేవలందిస్తున్నారు.

### జర్నలిజంలోనూ సేవలందిస్తూ..

ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, వార్త, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, సాక్షి, భూమిక, దక్కన్ లాండ్, పాలపిట్ట వంటి పత్రికల్లో సాహిత్య, సామాజిక, విద్యా రంగాలపై 295కు పైగా సంపాదకీయ వ్యాసాలు రచించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 32 పరిశోధనా పత్రాలను సమర్పించారు.

### సమసమాజ స్థాపనే లక్ష్యం...

బోధన, పరిశోధన, సృజన ఆయనకు ఇష్టమైన రంగాలు. సామాజిక రుగ్మతల నిర్మూలనతో సమసమాజ స్థాపనే తన ఆశయమని బెల్లి యాదయ్య చెబుతారు. పొలం, తరగతి గది తనకు ఇష్టమైన స్థలాలని పేర్కొంటారు. గ్రామీణ నేపథ్యం నుంచి ఎదిగి విద్య, సాహిత్యం, సమాజ సేవలో విశిష్ట కృషి చేస్తున్న బెల్లి యాదయ్య జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

### సమసమాజం ఏర్పడాలని ఆశిస్తున్నాను..

**బెల్లి యాదయ్య, ప్రధానాచార్యులు, అసోసియేట్ ప్రొఫెసర్**

విద్య, సాహిత్యం సమాజాన్ని మార్చగల శక్తివంతమైన సాధనాలు. విద్యార్థులు మంచి విలువలు, సామాజిక బాధ్యతలతో ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. సామాజిక రుగ్మతలు తొలగి సమానత్వం నెలకొన్న సమసమాజం ఏర్పడాలని నేను ఆశిస్తున్నాను

# మోడల్ హౌసింగ్ కాలనీ మౌలిక సదుపాయాల కోసం 20 కోట్లు మంజూరు..

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ టౌన్, మార్చి 10, ప్రభాత వార్త : హుజుర్ నగర్ పట్టణ పరిధిలో ఫణిగిరి గట్టు రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ మోడల్ హౌసింగ్ కాలనీ లో మోలిక సదుపాయా ల కల్పనలో భాగంగా రూ 20 కోట్లు మంజూరు చేసినట్లు భారీ నీటిపారుదల పవర్స రఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం తెలి పారు. ఈ నిధులతో మోడల్ కాలనీ లో మోలిక సదుపాయాలైన పాఠశాల భవ నం, కమ్యూనిటీ హాల్, అంగన్ వాడి భవనం,షాపింగ్ కాంప్లెక్స్ ఇతర అవస రమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదు గా మోడల్ కాలనీ ఇండ్లను ప్రారంభిస్తా మని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నా రు



# ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలి

**వలిగొండ మార్చి 10 ప్రభాత వార్త :**

ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనుల నిర్మాణంలో ప్రభుత్వ అధికారుల, కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో మంగళవారం సంగెం గ్రామ పరిధిలోని ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ లు మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనులను నవంబర్ 22న ప్రారంభించిన నేటికీ 20 శాతం కూడా పనులు పూర్తి కాలేదన్నారు. ఇప్పటికే రైతాంగం ఒక పంటను నష్టపోయిందని ఇదే రకంగా పనులు కొనసాగితే మరో పంట నష్టపోయే అవకాశం ఉందని వెంటనే పనుల జాప్యంపై ఇరిగేషన్ శాఖ అధికారులు, భువనగిరి ఎమ్మెల్యే స్పందించి పనులను పరిశీలించాలని, త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపున ధర్మారెడ్డి పల్లి కత్వ వద్ద నిర్మాణం చేస్తున్న సైడ్ వాల్ లో ఐరన్



వాడకుండానే కంకర సిమెంట్, డస్ట్ తో నిర్మిస్తున్నారని అది ఏరకంగా నాణ్యత ఉంటుందని ప్రశ్నించారు. కాలువ మరమ్మత్తు పనుల వేగం కోసం అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఈనెల 12న చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, నాయకులు ఆకుల మారయ్య, నారి రామస్వామి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, అంగిటి దేవేందర్ రెడ్డి, దేశపాక రవి, నారి జంగయ్య నారి వెంకటేష్, రోండి మల్లేశం, కేసాని మల్లయ్య, రైతులు పబ్బతి మల్లేశం, ఏనుగు రాంరెడ్డి, సుర్కంటి రామ చంద్రారెడ్డి, కీసరీ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షునిగా సారాజి శంకర్

**బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త:**



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గొల్ల కురుమ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నికలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సారాజి శంకర్, ఉపాధ్యక్షులుగా జాల జగన్, జనరల్ సెక్రెటరీగా కొమిరే అర్జున్, కోశాధికారిగా ఎరుసాని శ్రీకాంత్, ఆర్గనైజర్లుగా సారాజి పాండు, బూర్గం మహేష్, బండారి ఆంజనేయులు, కర్కి చందు లను సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులను గ్రామ సర్పంచ్ కొమిరే శ్రీకాంత్ శాలులతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు తోకల శ్రీనివాస్, సారాజి యాదగిరి పోలమోని భాస్కర్, కొమిరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరెల్లి భద్రాచలం రోడ్డు భూ సర్వేను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**వలిగొండ మార్చి 10 ప్రభాతవార్త :**



గౌరెల్లి భద్రాచలం రోడ్డు భూ సర్వే మంగళవారం మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తుండగా రైతులు సర్వేలు అడ్డుకున్నారు. సంఘటన స్థలానికి తాసిల్దార్ దశరథ, ఆర్ఐలు కరుణాకర్ రెడ్డి, నాగేష్ లతో కలిసి చేరుకొని భూనిర్వాసితులకు ప్రభుత్వ నియమ నిబంధనలను వివరించారు. అయినా రైతులు ససేమిరా అంటూ సర్వేను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తరతరాల నుండి వస్తున్న మా భూమిని లాక్కోవడమే కాకుండా సరియైన నష్టపరిహారం చెల్లించకుండా భూ సర్వే చేయడం ఏమిటని ఆవేదన చెందారు. ఆర్ ఆర్ ఆర్ రోడ్డు భూ నిర్వాసితులకు ఇచ్చిన నష్టపరిహారమే మాకు కూడా చెల్లించాలని లేనియెడల ఎంతటికి తాగానికైనా పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్తూ రైతులను నట్టేట ముస్తుందని విమర్శించారు. సరియైన నష్టపరిహారం చెల్లిస్తే ప్రభుత్వానికి, రోడ్డు నిర్మాణానికి రైతులం అంతా సానుకూలంగా స్పందించి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్గ రవీందర్, రాములు, వెంకటేశం, మహేష్, వెంకటేశం, దేవరపల్లి భూపాల్ రెడ్డి, రాపోలు గోపి నారీ రమేష్, భీమిడి మల్లారెడ్డి, రావుల సంజీవరెడ్డి, బుంగమట్ల లింగస్వామి పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజనమే మా లక్ష్యం

**మోత్కూరు, మార్చి 10, ప్రభాతవార్త:**

వార్డుల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. రాబోయే 99 రోజుల్లో ప్రజా సంక్షేమం, వార్డుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో 1వ మరియు 2వ వార్డుల కోసం నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక్ష సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, వార్డు కౌన్సిలర్ కురిమిల్ల ప్రమీలతో కలిసి పాలనలో పారదర్శకతను పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు,



అధికారులు, స్థానికులు కలిసి వార్డులో ర్యాలీ నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, వెంకన్న, మేనేజర్ ప్రభాకర్, మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాల స్ఫూర్తితోనే మహిళా సాధికారత

**మోత్కూరు, మార్చి 10 ప్రభాతవార్త;**



సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, విప్లవాత్మక సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యమని నమ్మిన ఆమె జీవితాంతం బాలికల విద్యాభివృద్ధి, మహిళల హక్కుల కోసం అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోతగాని మల్లేశం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్యతో పాటు సంగిశెట్టి రూబెన్, తీగల నర్సింహ్మా, అల్లే యాదయ్య, బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీల పాత్ర వెలకట్టలేనిది

**మోత్కూర్ మార్చి 10 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం 1లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లకు చీరలు పంపిణీ చేసి, వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని, చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధిలో వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఎంతో ఓపికతో, బాధ్యతాయుతంగా అంగన్‌వాడీ సిబ్బంది నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ, దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయా కేంద్రాల సిబ్బంది సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

## స్థానిక శాసనసభ్యులు కుంభం

**భువనగిరి రూరల్ మార్చి 10 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబా నికి చెందిన ముగ్గురు చనిపోవడంతో భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం లో విషాద ఛాయలు అలముకున్నాయి. మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతులకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ముగ్గురు ఒకేసారి చనిపోవడం చాలా బాధాకరమని, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచి ఎడ్ల వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, రెడ్ల సత్తిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజులను బీసీ (ఏ)కు మార్చాలి.

**అడ్డగూడూరు, మార్చి10 ప్రభాత వార్త 10:** ముదిరాజ్‌లను బీసీ(డీ) నుండి బీసీ(ఏ) కేటగిరీకి మార్చే అంశాన్ని ప్రభుత్వం మరిచిందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మెపా మండల నాయకుడు దాసరి అర్వపల్లి ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ముదిరాజ్‌లను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని, ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్ సహా మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న జాతీయస్థాయి నాటక, నాటిక పోటీలు ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రేక్షకులు

**మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త**

పద్య నాటక, సాంఘిక నాటికలు నేడు సమాజంలో పెచ్చరిల్లుతున్న వివిధ ధోరణులను కళ్లకు కట్టినట్లుగా ఉన్నాయని,ఆయా సమస్యలను, సవాళ్లనూ ప్రతిభావంతంగా చర్చించి, పరిష్కారాలను సూచించాయని ప్రముఖ పారిశ్రామికవేత్త జయిని మురళి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిసోర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ రెడ్డి లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ,ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్.. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియం సంయుక్తంగా నిర్వహిస్తున్న నందిని అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు, నృత్యోత్సవాలు రెండవరోజు (మంగళవారం) వారు జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. మొదటగా సిరిమువ్వనాట్యమండలి మిర్యాలగూడ మాస్టారు రాము, అభినయరుద్ర నాట్యమండలి ఖమ్మం మాస్టారు ఫణి కుమార్సం యుక్తంగా చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అతిథులచే షీల్డు , సర్టిఫికెట్లను అందజేశారు. "ఎవరు" సాంఘిక నాటిక అద్దేపల్లి, ఆరాధ్యుల ఆర్ట్స్ తెనాలి గుంటూరు జిల్లా కళాకారులు ప్రదర్శించారు. "తరమెల్లి పోతున్నది" సాంఘిక నాటిక శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్, గుంటూరు జిల్లా నిర్వహించారు.'




'ఇంద్రప్రస్థం" సాంఘిక నాటిక అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ప్రదర్శించడం జరిగింది. ప్రదర్శన అనంతరం నాటిక లో పాల్గొన్న నటీనటులకు ప్రోత్సాహక బహుమతులతో పాటు షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందచేత

**మాడుగులపల్లి, మార్చి 10 ప్రభాత వార్త**





పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో చదువుతున్న, పేద విద్యార్థులకు, చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాదించాలనే, సదుద్దేశం తో మండలంలోని పుచ్చకాయల గూడెం కు చెందిన మాద్దుల యాదగిరి దాదాపు 60 మంది విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్, పెన్నుల సెట్ ను, మంగళవారం పాఠశాల ఎస్ ఓ సునీత,మండల రెవిన్యూ అధికారి సరోజ పావని చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించి, చదువు నేర్పిన గురువులకు, తల్లి దండ్రులకు, మన పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. వారి వెంట ఆర్ ఐ శ్యాం, జీపీఓ శ్రీనివాస్, ఉపాధ్యాయి నీలు తదితరులున్నారు.

## సావిత్రిబాయి ఆశయ సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**



**మిర్యాలగూడ,మార్చి 10 ప్రభాతవార్త** మొట్టమొదటిమహిళ ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త కవి రచయిత్రి సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పదవ తరగతి పరీక్షల కు హాజరయ్యే పరీక్ష ప్యాడ్స్, పెన్స్ సామాగ్రి పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ చదువుల తల్లి సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా నాయకురాలు సందేనా బోయిన జయమ్మ, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక,బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్ర,బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, ఎస్ పి నాయుడు, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, విజయ, జ్యోష్ణ, ఇందు, హేమలత, శైలజ, మనీషా, అశ్విని, ప్రియదర్శిని, శ్రీజ, అనన్య, రేణుక, ధనలక్ష్మి, శరణ్య, వైష్ణవి, సింధు, దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా 2కె రన్ నిర్వహణ.

**హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్ పర్సన్**




**మిర్యాలగూడ,మార్చి 10. ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ నుండి పై వంతెన వరకు 2కె రన్ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ లు పాల్గొని కార్యక్రమాల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజల సహకారంతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు స్ఫూర్తి నింపి సహకరించాలన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ 2కె రన్ కార్యక్రమంలో పట్టణంలోని ప్రధాన వీధులు ప్రధాన ఆకర్షణగా కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకర్ష నీయమైన దుస్తులు వేసుకొని పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, గుడిపాటి కోటయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, చిలుకూరు బాలు,బంటు లక్ష్మీనారాయణ, మెప్మా బక్కయ్య, సిబ్బంది, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాది నివారణకు పశువులకు టీకాలు

**మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త**



పశువులకు వ్యాపిస్తున్న గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు పంపిణీ చేస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ ఎడీ జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం పరిధిలోని ఆలగడప, హనుమపేట, లావుడి తండా గ్రామాలలో సుమారు 450 పశువులకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. పశువుల్లో సీజనల్ గా వస్తున్న వ్యాధి నివారణకు పాడి రైతులు టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి, జ్ఞానేశ్వర్ ప్రసాద్, సర్పంచులు ఇంద్రపల్లి కుమారి, లావుడి శ్రీహరి, సిబ్బంది చిరంజీవి, శ్రీకాంత్,గోపాల మిత్రలు వెంకట్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయిపూలే సేవలు చిరస్మరణీయం సైదులు గౌడ్

**మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త**

భారతీయ సామాజిక సంఘ సంస్కర్త సావిత్రీబాయిపూలే వర్ధంతి



సందర్భంగా మంగళవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ ఆధ్వర్యంలో సావిత్రీ భాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఉపాధ్యాయు రాలు, రచయిత్రి సావిత్రిబాయి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సరికొండ రామకృష్ణంరాజు,కర్నాటి శివరామకృష్ణ, గునగంటి వెంకన్న గౌడ్, రిటైర్డ్ ఉద్యోగి రాజు,సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మొగ్దుంపల్లి, రాఘవాపురం, రాయరావుపేట గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రోడ్లలోని చెత్త సేకరించి శుభ్రపరచారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు శిగ నరేష్, సిద్ధ గోని శ్రీకాంత్ గౌడ్, బొర్ర రమేష్ లతోపాటు రాఘవాపురం పంచాయతీ కార్యదర్శి రాణి ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్ వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తోర్పునూరి రవి, జక్కి నగేష్, పొట్ట మంగమ్మ నరేందర్, గుంటిమిడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యాగం విజయవంతానికి భక్తులు సహకరించాలి

**మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త** ఈ నెల 26 న నిర్వహించ తలపెట్టిన శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహణకు భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి అన్నారు. మంగళవారం పట్టణం లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన స్వామీజీ మాట్లాడుతూ లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న క్రతువులో భగవత్ బంధు వులందరి భాగస్వామ్యం కల్పించ డమే లక్ష్యంగా భిక్షాటన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రైస్ మిల్లర్స్ కోశాధికారి గందె రాము, గుండా నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం ప్రారంభించనున్న ఇందిరమ్మ మోడల్ కాలనీ

**...... జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :**

ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తికావస్తుందని ఈ మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల లో సి ఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళ వారం నియోజకవర్గ కేంద్రంలోని రామ స్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ లోని ఇందిరమ్మ ఇండ్ల బ్లాకులు, అంతర్గత రోడ్లు, సభాస్థలి ప్రాంతం, మొక్కలు నాటడం, పార్కింగ్ స్థలాన్ని పూర్తిగా పరిశీలించి పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారు లను ఆయన ఆదేశించారు.ఈ గృహాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హ త లేని వారికి ఈ జాబితాలో పేరు ఉంటే అధికారులపై చర్యలు వుంటాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి ఎంపిక లో అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన



చెప్పారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పీడీ సిద్దార్థ, పిడి హార్టికల్చర్ నాగయ్య, ఆర్డీవో శ్రీని వాసులు, ఈ ఈ మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి మున్సి పల్ కమిష నర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొ న్నారు

## వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**హుజూర్ నగర్ టౌన్ మార్చి 10, ప్రభాతవార్త:**



హుజూర్ నగర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ కమిటీల ఆధ్వర్యం లో మంగ ళవారం అంతర్జాతీయ మహి ళా దినోత్స వం వర్తక సంఘం భవనం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా హుజూర్ నగర్ తహసీల్దార్ బండ కవిత, ఎంపి డి ఓ లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ వీఆర్వో మంత్రి ప్రగడ గిరిజ, వాసవి క్లబ్ ఐపిసి పబ్బా గీత, ఆర్ సి గుండా ప్రవీణ్, జెడ్ సి కరాలపాటి పాపా రావు ఆర్ సి ఉప్పల రామ నరేష్ మాధవి అమ్మ, కొత్త శైలజ పొట్టు ముత్తు సోమలక్ష్మి, గుండా సుశీల కొత్త కళావతి, తమ్మన సుజాత, జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, డాక్టర్ వంగవీటి తులసి లకు శాలువా పూలమా లల తో సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రభుత్వాలు మహిళ సాధికారత కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్సి గుండా ప్రవీణ్, జెడ్ సి కరాలపాటి పాపారావు బండారు శ్రీనివాసరావు ఇమ్మడి సతీష్ వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్య క్షులు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంక టేశ్వర్లు వెచ్చ శ్యామల, ఆరేటి వెంకటలక్ష్మి, బూరుగు శ్రీనివాస రావు ఉప్పలంచు సతీష్ కామిశెట్టి శేఖర్ వరగాని శ్రీనివాసరావు చేపూరి అనంత రాములు, ప్రవీణ్, నరసింహా రావు పెండ్యాల నాని చిరంజీవి దయాకర్ ఆదినారాయ ణ గీత అపర్ణ ఈశ్వరమ్మ, లత పద్మ నాగలక్ష్మి, రాధా, శిరీష, లక్ష్మి మానస, కళ్యాణి, చేపూరి లక్ష్మణ్ పాల్గొన్నారు

## వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**హుజూర్ నగర్ రూరల్ ,మార్చి 10, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో తెలంగాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన వంటగ్యాస్ ధరలకు నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలతో మధ్యతరగతి ప్రజల పై భారం పెరుగుతుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 సంవత్సరాల కాలంలో పెట్రోల్ ,డీజిల్ తో పాటు గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర, గోపరాజు మాదూరి , నరసింహచారి,లక్ష్మీనరసింహ, కృష్ణారావు ,శ్రీను ,గోపి, కృష్ణమూర్తి, గోపాలరావు, లక్ష్మమ్మ ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు అంకితభావంతో కృషి చేయాలి

**మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 10, ప్రభాత వార్త :** విద్యార్థులు చిన్నతనం నుంచి లక్ష్యా లను ఏర్పరచుకొని అంకితభావం తో కృషిచేసి వాటిని చేరుకోవాలని మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కో లు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల విద్యా ర్థినులు గత సంవత్సరం మాదిరి గా ఫలితాలలో జిల్లా మొదటి స్థానం కోసం కృషి చేసి సాధించాలన్నారు. వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన టీచర్స్,నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని రాణించా లని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ ద్వారా అందించిన పరీక్ష ప్యాడ్ లు పెన్నులు, పెన్సిల్ లను విద్యా ర్థులకు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ విద్యా ర్థినులకు శానిటరీ ప్యాడ్స్ బర్నిం గ్ మిష న్ ఇస్తానని హామీ ప్రకటించగా, వైస్ చైర్మ న్ తన్నీరు మల్లికార్జునరావు రూ 10 వే లు పరీక్షల సమయంలో విద్యార్థులకు అల్పాహారం కోసం అందిం చారు. మున్సి పల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి పాఠశాల మరమ్మతుల కోసం రూ 20 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం దాడి నర్సిరెడ్డి, పిడి జనార్దన్ రెడ్డి, ఉపా ధ్యా యునిలు విద్యార్థినిలు పాల్గొన్నా రు



# హుజూర్ నగర్ వార్త

## ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 10, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మున్సి పాలిటీ పరిధిలోని 5, 6, 7 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, స్థానిక వార్డులలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 6వ వార్డులో జరిగిన పారిశుధ్య కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ బి . శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ తన్నీరు మల్లి కార్జున, వార్డుల కౌన్సిలర్ లు యరగాని సుష్మ, శీలం నాగమణి, వల్లెపు నాగరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ మేరీగ అశోక్,కార్యాలయ విభాగాధి పతులు,మెప్మా కార్యాలయ సిబ్బం ది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రబాయి పూలే వర్ధంతి

**నేరేడుచర్లమార్చి 10 ప్రభాత వార్త :**



అణగారిన వర్గాల వారికి విద్యను అందించడం కోసం తన జీవితాన్ని సైతం అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని మంగళవారం నేరేడుచర్లలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సూర్యాపేట జిల్లా బీసీ హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువులకై నిరంతరం పాటుపడిన మహిళ, చైతన్య మూర్తి సావిత్రబాయి పూలే అన్నారు. సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిందన్నారు. అట్టడుగు వర్గాల వారిలో విజ్ఞానాన్ని నింపడం కోసం సర్వసం త్యాగం చేసిన మహోన్నత మూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఎడవల్లి అరుణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, జంగిలి వెంకటేశ్వర్లు, రాపోలు నవీన్, బత్తిని శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున, కొదమగుండ్ల నరేశ్, సతీష్ ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలిసా పారాయణములు

**మేళ్ళచెరువు మార్చి 10 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూ నీలసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో మంగళవారం సందర్భముగా హనుమాన్చాలిసా పారాయణములు, తమల పాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పంటల సాగుకు కోతులు, అడవి పందుల బెడద

## ప్రత్యామ్నాయ పంటలకు మన నేలలు అనుకూలమా...?

**రాజాపేట, మార్చి 10 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో పంటల సాగు చేస్తున్న రైతులకు కోతులు, అడవి పందుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా మొక్కజొన్న, వరి, కూరగాయల పంటలను కోతులు, అడవి పందులు తీవ్రంగా నాశనం చేస్తున్నాయి. రాత్రివేళల్లో పొలాల్లోకి గుంపులుగా వచ్చే అడవి పందులు పంటలను తవ్వి నాశనం చేస్తుండగా, పగటి సమయంలో కోతులు పండ్ల తోటలు, కూరగాయల పొలాలను దెబ్బతీస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. పంటలను కాపాడుకోవడానికి రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్ద గస్తీ కాస్తున్నారు. కొందరు రైతులు పొలాల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు డబ్బాలు, డ్రమ్స్ వంటి శబ్ద పరికరాలు పెట్టి జంతువులను తరిమేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే సమస్య పూర్తిగా తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కోతులు, అడవి పందుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. ప్రత్యామ్నాయ పంటలతో కోతులు, అడవి పందుల నివారణ...గ్రామీణ ప్రాంతాల్లో పంటల సాగులో కోతులు, అడవి పందుల బెడద సమస్యకు పరిష్కారంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. నిపుణుల సూచనల ప్రకారం కోతులు, అడవి పందులు ఎక్కువగా తినని పంటలను సాగు చేస్తే నష్టం తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ముఖ్యంగా పసుపు, మిరప, నిమ్మ, ఎర్రజొన్న, అల్లం వంటి పంటలను సాగు చేయడం వల్ల జంతువుల దాడి తక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే పొలాల అంచుల్లో మిరప, పసుపు వంటి పంటలను వేయడం వల్ల కోతులు, అడవి పందులు పొలాల్లోకి రావడానికి కొంతవరకు నిరుత్సాహం చెందుతాయని రైతులు చెబుతున్నారు. ఈ విధంగా ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా పంటల నష్టాన్ని తగ్గించుకోవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. మన నేలల్లో ఈ పంటలు పండే అవకాశం ఉన్నదా లేదా రైతులకు సరైన అవగాహన లేకుండా ఉన్నది. అయితే సమస్య పూర్తిగా తగ్గాలంటే ప్రభుత్వం, అటవీ శాఖ కలిసి శాశ్వత చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్...ప్రత్యామ్నాయ పంటలు రైతులు వేయడం లేదని సూచిస్తున్న ప్రభుత్వం కోతులు, అడవి పందుల బెడద నివారణకు చర్యలు ప్రభుత్వం చేపట్టాలని రైతుల గ్రూపుల్లో పోస్ట్ షేర్ అవుతున్నది. మండల, జిల్లా, రాష్ట్ర అధికారులకు గ్రామస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు తెలియక రైతులపై నిందలు వేస్తున్నారని ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి రైతులు సుముఖంగా ఉన్నప్పటికీ జంతువుల నివారణకు చర్యలు చేపట్టకపోవడం రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని నివారణ చర్యలు చేపడితే రైతులకు మేలు జరిగే అవకాశం ఉన్నదని రైతులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ డిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భోగ హరినాథ్ కోరుతున్నారు.

# అపుడే ఎండుతున్న పంటలు

**రాజాపేట, మార్చి 10 ప్రభాతవార్త**





ఎండలు చెరువుల్లో నీటి చుక్క లేక భూగర్భ జలాలు అడగండి పంటలు అప్పుడే ఎండిపోతున్నాయి. దాంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన సామల మురళికి చెందిన వ్యవసాయ పొలాన్ని అదే గ్రామానికి చెందిన రైతు రంగ వెంకటేష్ కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేశాడు. మూడున్నర ఎకరాలలో 60 వేలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేశాడు. ఒరి శివారులో ఉన్న చెరువుల్లో నీళ్ల లేక ఎండిపోయాయి. దాంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఉన్న ఒక్క బోరు వట్టిపోయి సాగునీరు అందక పొట్ట దశలో ఉన్న వరి చేను ఇప్పటికే సగం వరకు ఎండిపోయింది. చేసేదేమీ లేక రైతు ఎండిన పంట పొలాన్ని గొర్రెలకు పశువులకు వదిలేశాడు.

# అక్షర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**రాజాపేట, మార్చి 10 ప్రభాతవార్త**



అక్షర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున స్థానిక ఎంఆర్సి రాజాపేట లో సర్పంచ్ లకు ప్రధాన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్పంచుల, ప్రధానోపాధ్యాయుల కసమావేశము మండల విద్యాధికారి చంద రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ హాజరై ఉపాధ్యాయులను సర్పంచులను ఉద్దేశించి మాట్లాడారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, పాఠశాలలో అవసరమయిన మోలిక వసతులు కల్పించాలని సర్పంచులను కోరారు. ఉచితంగా పుస్తకాలు యూనిఫామ్స్ మధ్యాహ్న భోజనము లతో పాటు వైద్య ఆరోగ్య విషయాలపై కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండలంలో ఉపాధ్యాయులు నాణ్యమయిన విద్యా అందిస్తున్నారని అన్నారు . పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించి డబ్బులు వృదా చేసుకోకుండా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. పిల్లలు సెల్ఫోన్ వాడకుండా చదువుపై దృష్టి ఉంచాలని దానికోసం తల్లిదండ్రులు కృషి చేసేవిధంగా అవగాహన కల్పించాలని కోరారు. తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిన్నతనం నుండే పిల్లలకు నైతిక విద్య పాఠశాలల్లో నేర్పిస్తే సమ సమాజ నిర్మాణం సిద్ధిస్తుందన్నారు ప్రతి పాఠశాల భౌతిక మోలిక వసతులతో కళకళలాడేలా యువ సర్పంచులు చూడాలన్నారు విద్యతోనే మార్పు వస్తుందని ప్రజల ఆలోచన విధానంలో మార్పు తేవాలని సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రంగా నరేష్, పల్లె సంతోష్, కోయ మధు, చింతల సంపత్ , ఎం. జ్యోతి, జి. అనూష , ఎన్. నరేష్ మాట్లాడారు. మండలంలోని 20 మంది సర్పంచులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికై నా సర్పంచ్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తడక రాజు, కి మనోజ్ కుమార్ ,ఎస్ విజయలక్ష్మి ,ఎం శ్రీనివాస్ రెడ్డి ,జే ప్రభాకర్,జి. కోటిరెడ్డి , ఎల్. రవీందర్ రెడ్డి టి ఉమామహేశ్వర్.. జి శోభ , బి వసంత , ఎస్ విజయలక్ష్మి, కే కిరణ్మయీ అందరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచులకు గౌరవంగా షాల్వాలతో సన్మాన కార్యక్రమం జరిగింది. నమిల భరత్ కుమార్ పాడిన బడిబాట గురించి పాటలు అలరించాయి.

## 200 మంది ఉత్తమ విద్యార్థులకు సైకిల్ అందజేస్తాము

**రాజాపేట మార్చి 10 ప్రభాతవార్త**



రాజాపేట పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలోని 10 వ తరగతి చదివి పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల కోసం మంగళవారం వీడ్కోలు సమావ్నేశ జరిగింది. ఈ సమావేశంలో డీఈవో కందుల సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఎటువంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ సూచన మేరకు జిల్లా స్థాయిలో మంచి ఉత్తీర్ణత కనబర్చిన 200 మంది విద్యార్థులకు సైకిల్ ను బహుమతిగా అందచేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా గ్రామ ప్రథమ పౌరులు ,సర్పంచ్ కోయ మధు పాల్గొన్నారు.గతంలో తాను ప్రకటించిన విధంగా తన గౌరవ వేతనాన్ని విద్యా,వైద్యం కోసం అందిస్తానని పేర్కొన్న విధంగా విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెమిల కేదారి పాల్గొన్నారు.




## IIన ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం...

**రాజాపేట మార్చి 10 ప్రభాతవార్త**

తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ ఛైర్మన్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ నెల 11తేదీన ఉదయం 10:30 గంటలకు గాంధీభవన్ లో నిర్వహించబడనుందని జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్ రాంజీ నాయక్ చౌహాన్ కోరారు. రాష్టంలోని 621 మండలాల నుంచి ప్రతి మండలం నుండి 5 మంది ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశంలో పాల్గొనాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల ఎస్సీ , ఎస్టి డిక్లరేషన్ అమలు మిగిలిన హామీలపై ఈ సమావేశంలో చర్చించి పార్టీ అధిష్టానానికి నివేదిక ఇవ్వనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ ఛైర్మన్ విక్రాంత్ బూర్య, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క తదితరులు పాల్గొననున్నారని చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఛైర్మన్ చౌహాన్ కోరారు.

## కాలేశ్వరం కాల్వ పనులు పూర్తి చేయాలి

**రాజాపేట మార్చి 10 ప్రభాతవా :**



పెండింగ్ లో ఉన్న కాలేశ్వరం కాల్వ పనులు వెంటనే పూర్తి చేసి గొలుసు కట్టు చెరువులు నింపాలని కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ వంచ వీరారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కాలేశ్వరం 15 ప్యాకేజ్ లో భాగంగా బేగంపేట, చల్లూరు గ్రామాల రైతుల నుంచి ప్రభుత్వం భూమిని సేకరించినప్పటికీ కాల్వపనులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కొండ్రెడ్డి చెరువు, మల్లెగూడం మీదుగా సింగారం వైపు కొంత మేరకు కాల్వ పనులు చేపట్టారని గుర్తు చేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాల్వ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాభావంతో నిండిన చెరువులు వేసవి సమీపించడంతో పూర్తిగా ఎండిపోయి భూగర్భ జలాలు అడగండి పోయాయన్నారు. దాంతో బోర్లు, బావులు వట్టిపోయి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేశ్వరం 15 ప్యాకేజ్ ద్వారా రాజాపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులను నింపేందుకు కృషి చేయాలని కోరారు.

## దేవస్థానం లో హుండీ ఆదాయం లెక్కింపు

**యాదగిరిగుట్ట మార్చి 10 (ప్రభాత వార్త):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నారసింహ స్వామి దేవస్థానం లో మంగళవారం హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది. సత్య నారాయణ వ్రతం మండపం 2 లో 28 రోజుల హుండీ లెక్కింపులో సుమారు 1,86,44,511 00రూ ఆదాయం వచ్చిందని దేవస్థానం అధికారులు తెలిపారు.. అలాగే 57500గ్రాములు బంగారం, 2,750 ల వెండి భక్తుల ద్వారా వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. అలాగే అమెరికా 329, ఇంగ్లాండ్ 40, వియత్నాం 301000, నేపాల్45, కెనడా 160, ఆస్ట్రేలియా30, హంకాంగ్ 510, ఇండోనే షియా1000,మలేషియా10, బ్రెజిల్10,యూరోప్5, సౌతాఫ్రికా 50, ఇలా వ అనేక దేశాల నుంచి కరెన్సీ వచ్చా యని దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈఓ భవాని శంకర్, డిఈఓ దొర్భాల భాస్కర్ శర్మ, అధికా రులు సురేందర్ రెడ్డి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్ నాగయ్య కుటుంబానికి సహాయం.

తిరుమలగిరి మార్చి 10 (ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామపంచాయతీలో పనిచేసినటువంటి బిల్ కలెక్టర్ శ్యామల నాగయ్య అనారోగ్యంతో బాధపడుత అకాలంగా మరణించడం జరిగింది వారి కుటుంబానికి ఛత్రపతి



శివాజీ యువసేన యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా క్వింట బియ్యం మంగళవారం నాడు అందజేయడం జరిగింది వారి కుటుంబానికి యూత్ ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రేగుల అనిల్ ఉపాధ్యక్షుడు కారు పోతుల మధు యూత్ సీనియర్ సభ్యులు దూదిమెట్ల ప్రవీణ్ బీసు శ్రీకాంత్ ఇట్టబోయిన కుమారు దోరణాల కృష్ణ బేతు ప్రవీణ్ నక్క యాదగిరి కారు పోతుల రమేష నలుబాల హరీష్ కొండవీని మహేష్ ఇట్టబోయిన మనీ వల్లపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

తిరుమలగిరి మార్చి 10 (ప్రభాతవార్త.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నాడు



ఉదయం 6వ వార్డ్ లో ఉన్నటువంటి మురికి కాలువలను క్లీన్ చేయడం, మరియు పిచ్చి మొక్కలను తొలగించడం, స్వీపింగ్ చేయించారు ఈ కార్యక్రమంలో, వార్డ్ కౌన్సిలర్ కేసిడి కవిత వెంకట్ రెడ్డి గహ, మున్సిపల్ కమిషనర్లు రామచంద్రరావు వార్డు సభ్యులు, రవీందర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు

## ఉచితంగా పశువులకు గాలికుండ్లు వ్యాధి నివారణ టీకా పంపిణీ.

తిరుమలగిరి మార్చి 10 (ప్రభాతవార్త.

నందపురం గ్రామంలో పాడిపశువులకు మరియు దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ కన్నెబోయిన మల్లయ్య ప్రారంభించారు . ఈ సందర్భంగా 65 గేదెలకు దూడలకు మరియు 70 తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మరియు రైతులు జక్కుల లింగయ్య, చీమల మల్లయ్య ,మొగుళ్ళ మీనయ్య, కిష్టయ్య, నవీన్ లు మరియు పశు వైద్య సిబ్బంది ఇంచార్జ్ డాక్టర్ బత్తుల రవి, తాటిపాముల లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎల్ ఎస్ ఏ ఎం స్వప్న, గోపాలమిత్ర సిహెచ్ సోమయ్య, కే రమేష్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అంగన్వాడి సూపర్వైజర్ కు ఘనంగా సన్మానం.

తిరుమలగిరి మార్చి 10 (ప్రభాతవార్త.

సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మండల ఉత్తమ అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరి మంగమ్మను మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా




కలెక్టర్ లో మహిళాదినోత్సవం సందర్భంగా ఉత్తమ అంగన్వాడి సూపర్వైజర్ గా కందుకూరి మంగమ్మ ఘనంగాసన్మానించి అవార్డు మరియు ప్రశంస పత్రం కథలో కలెక్టర్ సీతారామారావు ఏఎస్పి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉత్తమ సూపర్వైజర్ గా ఈ అవార్డు రావడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డు నా బాధ్యతను గుర్తు చేస్తూ మునుముందు మండల అంగన్వాడీలకు సేవ చేయడానికి అవకాశం వచ్చిందని నా వంతు కృషిగా అంగన్వాడీలకు సేవ చేస్తానని ఆమె చెప్పారు.

## చదువుల తల్లి సావిత్రీబాయి

తుంగతుర్తి . మార్చి 10. (ప్రభాతవార్త

మహిళ సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ



భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళలకు విద్య నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించి తొలి మహిళ పాఠశాలను ప్రారంభించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి అని అన్నారు .జ్యోతి రావు పూలే అడుగుజాడలలో నడిచిన వీరవనిత సావిత్రిబాయి అన్నారు. ఆమె త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గోపగాని రమేష్ , గోపగాని శ్రీనివాస్ , గోపగాని వెంకన్న ,మల్లికార్జున్,, సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ కుపశువులకు టీకాలు తప్పనిసరి వేయించాలి

తుంగతుర్తి. మార్చి 10. (ప్రభాతవార్త

గ్రామాలలోని రైతులుపశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని వెలుగు పల్లి సర్పంచ్ అశ్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధిటీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు రోగాలు రాకుండా నివారణ కోసం టీకాలు తప్పనిసరి అని అన్నారు. గ్రామంలో 16 ఆవులు, 96 గేదెలకు టీకాలు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ నరేష్, ఉప సర్పంచ్ సాయికుమార్ ,సిబ్బంది రాజశేఖర్ , శ్రీను, రవి, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.






## భూముల రీ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి తహసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్... మార్చి 10 (ప్రభాతవార్త...

. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే చేయుటకు గ్రామాలకు వచ్చే రెవిన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్




శ్రీనివాసరావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని గుల్ల సింగారం దిర్శనపెల్లి గ్రామాలలో గ్రామ సభలో నిర్వహించి మాట్లాడుతూ రిసర్వే వలన రైతులకు కలిగే ఉపయోగాలను భూ తగాదాలు లేకుండా భూ సరిహద్దులను ఏర్పాటు చేయుటకు రైతులు సహకరించాలని కోరారు సర్వే అనంతరం రైతులకు భూభారతి చట్టం ప్రకారం భూ ఆధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డుల అధికారి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ప్రకాష్ సందీప్ ఐ జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి

నాగారం మార్చి 10 (ప్రభాత వార్త.

ఎస్సా రెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి అని మంగళవారం నాగారం మండల కేంద్రంలోని సూర్యాపేటజనగామ ప్రధాన రహదారిపై



రైతులు రాస్తారో నిర్వహించారు. ఎస్సా రెస్పీ కాల్వపై ప్రధానంగా వ్యవసాయ సాగు చేస్తున్న తమకు పొట్ట దశకు వచ్చి వరి చేను మొత్తం ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సా రెస్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ వెంకన్న నరాల మల్లయ్య జటంగి కేశవాణి అంజయ్య శ్రీకాంత్ బొంగు సతీష్ జటంగి జాన్ కదారి వినయ్ పురుషోత్తం లింగాల మల్లయ్య అంజయ్య బొంగు రమేష్ శ్రీను లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు రెండవ రోజు శిక్షణ.

తిరుమలగిరి మార్చి 10 (ప్రభాతవార్త.

సూర్యాపేట జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్లకు రెండవ రోజు ఎన్నికైన సర్పంచులకు శిక్షణ తరగతులకు హాజరైన తిరుమలగిరి మండల సర్పంచులు రామోజీ భగవాన్ ప్రేమ్ ప్రసాద్ వెంకన్న కృష్ణ చిరంజీవి నాయక్ బిచ్చు నాయక్ సైదులు రవి సోమన్న జ్ఞానేశ్వరి శ్రీలత రోజా స్వాతి సుజాత మంజుల తదితరులు పాల్గొన్నారు.



# వీడలేము... వీడిపోమంటూ వీడ్కోలు

త్రిపురారం, మార్చి 10. ప్రభాతవార్త:.

పాఠశాల విద్యలో కీలక దశ పదవ తరగతిదని ఈ దశలో నేర్చుకున్న చదువు, క్రమశిక్షణ, ఉపాధ్యాయులు నేర్పిన పలు అం శాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల విద్యాదశ ముగిసినందున వీడ్కోలు పలికిన అనంతరం భావోద్వేగానికి గురై పరస్పరం ఆ లింగనం చేసు కుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన అంశాలను మన్నం చేసుకుంటూ 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాల దశలో తమ భవిష్యత్తుకు ఉపయోగపడే తమకి ఇష్టమైన ఎంచుకొని ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ



సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాం స్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ సైదయ్య నర్సింహ స్వామి, లక్ష్మి, మాలోత్ దశరథ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మి, నరేందర్, ఝాన్సీ, లలిత, మమత, తిరుపతమ్మ, రాము తదితరులున్నారు.

ఘనంగా స్వ పరిపాల దినోత్సవ వేడుకలు. మండలంలోని చెన్నాయి పాలెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు



పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆకర్షణీయమైన దుస్తులతో ప్రత్యేకంగా అలంకరించుకొని ఉపాధ్యాయులు, అధికారులుగా మారి విద్యా బోధన చేయడంతో పాటు ఆలు అంశాలలో ప్రతిభ కనబరిచారు. అనంతరం చిన్నారులు నృ త్యాలు చేసి హాలీవుడ్ ని ఆకట్టుకోగా వారిని మండల విద్యాధికారి రమావతు రవి నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను తదితరులున్నారు.

# సోమారం అధ్యక్షులుగా జంపయ్య గౌడ్

రాజాపేట మార్చి 10 ప్రభాతవార్త

ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల అనుసారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెమీల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బొమ్మకంటి జంపయ్యకు నియామక పత్రమును అందజేసారు .ఈ సందర్భంగా జంపయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామ శాఖ అధ్యక్షుడు పదవి బాధ్యతలును మండల పార్టీ ఆధ్వర్యంలో అప్పగించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశల కృషి చేస్తానన్నాను. సహకరించిన మండల పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నెమీలి మహేందర్



గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ ఇంజ నరేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు విటల్ నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వర్ బాలరాజ్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగా నరేష్ గౌడ్, దూది వెంకటపురం సర్పంచ్ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెండు భాస్కర్ రెడ్డి, గొలుసుల యాకూబ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, రఘునాథ్ పురం గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు, గిరిరాజు స్వామి, గిరిరాజు ఆంజనేయులు, బూడిద సురేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్

యాదగిరిగుట్ట మార్చి 10 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కొండపైకి వెళ్లేందుకు ఇటీవల కొత్తగా నిర్మాణం చేసిన ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనుల పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పనులు ఏ ఏ దశలో ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకుంటూ, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి



చేయాలని అధికా రులను ఆదేశించారు. భక్తులు సురక్షితంగా ప్రయాణించేలా ఘాట్ రోడ్డు పనులను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్



అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారి సరిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి

దుగ్గొండి, మార్చి 10, ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని స్థానిక సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్, పంచాయితీ కార్యదర్శి స్పందన అన్నరు. మండలంలోని మర్రిపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభ జరిగింది ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామంలో వేసవిలో నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. ఇంటి పన్ను, నల్ల పన్నులు వందశాతం పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డుమెంబర్లు కుక్కముడి కవిత, కుక్కముడి లత, రాజేందర్, రాదారపు అశోక్, ద్యాగం రాణి, గాజు శివాజీ, ఎరుకల పద్మ, సీఏ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# తోటి డ్రైవర్ కు ఆర్థిక సహాయం



సంస్థాన్ నారాయణపురం, మార్చి 10 ప్రభాతవా

స్తంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ గవ్వల అనిల్ ఇటీవల లారీ పట్టా కడుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడి గాయపడ్డాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి డ్రైవర్స్ జై దుర్గామాత లారీ డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు మంగళవారం గవ్వల అనిల్ ని పరామర్శించి రూ. 25000 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలాంటి డ్రైవర్స్ కి ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు జై దుర్గామాత లారీ డ్రైవర్స్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండ వినయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఎడ్ల వెంకటేష్, వనమోని గోపాల్, ప్రదానకార్యదర్శి దూసరి శ్రీశైలం, మద్ది అశోక్, అంతటి కృష్ణ, బద్దుల శివశంకర్, బోయ శ్రీను, చేరుకుపల్లి కృష్ణ, జనగాంవెంకటేష్, లారీడ్రైవర్స్ పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఐలయ్య

సంస్థాన్ నారాయణపురం, మార్చి 10 ప్రభాతవా



రాజ్యసభ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యా యాదవ్ కలిశారు. హైదరాబాదు సెక్రటేరియట్ లో నరేందర్ రెడ్డి చాంబర్లో కలిసిన ఐలయ్య యాదవ్ వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానించారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కారంటో తు బిక్షపతి నాయక్, సిలువేరు నరసింహులు, నెట్టు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పశు వైద్య శిబిరం

నడిగూడెం, మార్చి 10, ప్రభాతవార్త :

మండలంలోని బృందావన పురం గ్రామంలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఐదు ఆవులు, 147 గేదెలకు టీకాలను వేశారు. సర్పంచ్ సరిత, ఉప సర్పంచ్ సైదమ్మ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారు లు అఖిల, రవికుమార్, సిబ్బంది నాగేశ్వరరావు, మహేష్, గోవర్ధన్, కరుణాకర్ రెడ్డి, రమణమ్మ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట మార్చి 10 ప్రభాతవార్త

రాజాపేట లోని హరిజనవాడ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విధులు నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులుగా కొత్త అశ్విన్ కుమార్, విద్యాశాఖ మంత్రిగా ఎర్ర గోకుల వినయార్జున, కలెక్టర్ గా బుగ్గ గాయత్రి శ్రీనిజ, డి.ఇ.ఓ గా చిట్టి యతిష్య, ఎంపీడీవో గా ఎర్ర గోకుల శ్రీ నేహ, ఎంఈఓ గా భూక్య లోకేష్ ఉపాధ్యాయులుగా ప్రవళిక, దీక్షిత, సాత్విక్, యాకూబ్, షమిత్, అభిరాం, చంద్రకళ ,హర్షిత ,ప్రశాంతి ,హర్ష, సృజనిక, సంజన శ్రీ, దీపిక, లోహిత్, వర్షిత్, శ్రీ హర్ష, విశ్వతేజ్, శివానంద్, జాన్ వెస్లీ, అనూష, ప్రణీత్ లు ఉపాధ్యాయులుగా వారి విధులను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తడక రాజుగారు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆకుల భాస్కర్ ,ఉపాధ్యాయులు వనమాల రామలింగ చారి, నమిల శ్రీమతి, పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లకు 12న ఒకరోజు శిక్షణ

## కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

*నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త.*

మార్చి 10 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు , మున్సిపల్ కౌన్సిలర్లకు ఈనెల 12 న నల్గొండ జిల్లా కేంద్రంలో ఇవ్వనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళిక తో పాటు, ప్రభుత్వ ప్రాధామ్య పథకాలపై అందరు సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు తెలియజేసే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యంగా ఈ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులకు 99 కార్యచరణ ప్రణాళిక, ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన పథకాల పై అవగాహన, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యుల బాధ్యత తదితర అంశాలపై స్పష్టంగా వివరించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన శిక్షణ మెటీరియల్, తాగునీరు, టాయిలెట్లు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్ని పథకాలపై అవగాహన కల్పించే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరదీపికలు వంటివి తయారు చేయాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రధానాంశమైన పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ సందర్భంగా అన్ని జిల్లాల నుండి కార్యక్రమాన్ని బాగా నిర్వహించడం పట్ల కలెక్టర్లను అభినందించారు. అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ఈ నెల 12 న అన్ని జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, దీని ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా ,అన్ని కార్యక్రమాలలో వారు చురుకుగా పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకరోజు శిక్షణ కై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమైన 10 అంశాలకు సంబంధించి వారికి అర్థమయ్యే విధంగా వివరించడంతో పాటు, ప్రభుత్వ ప్రాధామ్య పథకాలపై తెలియజేయాలని చెప్పారు. అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు చేపట్టే అన్ని కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు నివేదికలను పంపించడంతోపాటు, డాక్యుమెంటేషన్ చేయాలని, కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని ఇన్చార్జి మంత్రితో పాటు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలన్నారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు .






# అదిగో.. ఇదిగో అంటూ 17 నెలలు!

**సర్వే చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇంకా అందని పారితోషకం**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చెమటోడ్చిన సిబ్బంది**

**చెప్పులు అరిగేలా తిరిగినా చేతికి రాని చెల్లింపులు**

**యాదాద్రి జిల్లాలో రూ.74 లక్షల బిల్లులు పెండింగ్**

**పారితోషికం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న ఆపరేటర్లు**

**బిల్లుల చెల్లింపుల ఊసెత్తని ప్రభుత్వంఉసురు మంటున్న ఆపరేటర్లు**

*గుండాల మార్చి 10 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పనిచేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటికీ పారితోషకం అందకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. సర్వే పూర్తై దాదాపు 17 నెలలు గడిచినా చెల్లింపులు జరగకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.2024 నవంబర్ 6 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి కుటుంబ వివరాలను నమోదు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలనీలు, గ్రామాలు తిరుగుతూ ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని సేకరించారు.అయితే సర్వే ముగిసిన తర్వాత నుంచి పారితోషికం చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మాత్రమే సుమారు రూ.74 లక్షల వరకు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సమస్యకు పరిష్కారం కనిపించలేదని డాటా ఎంట్రీ ఆపరేటర్లు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను పూర్తి చేసినప్పటికీ తమ శ్రమకు తగిన పారితోషికం ఇప్పటికీ అందకపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలో రూ.74 లక్షల బకాయిలు...**

యాదాద్రి భువనగిరి జిల్లాలోనే సర్వేలో పనిచేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సుమారు రూ.74 లక్షల వరకు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. బిల్లులు సమర్పించినప్పటికీ చెల్లింపులు జరగకపోవడం సిబ్బందిని తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. జిల్లాలో 2,59,872 ఇండ్లను సర్వే చేయగా వాటిని ఆన్లైన్ చేయడానికి ఆపరేటర్లు రాత్రి పగళ్ళు కష్టపడ్డారు .17 నెలలు గాడిసిపోతున్న ఆపరేటర్లకు నయాపైసా చెల్లింపులు చేసిన దాఖలాలు యాదాద్రి జిల్లాలో కనిపించడం లేదు. ఈ సర్వే 2024 నవంబర్ 6 నుంచి 21 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 427 గ్రామ పంచాయతీల తో పాటు ఆరు మున్సిపాలిటీల పరిధిలోని 104 వార్డు స్థానాల్లో సర్వే కొనసాగింది.

**ఫైళ్లలోనే చిక్కుకున్న పారితోషికం?...**

డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇవ్వాల్సిన పారితోషికం సంబంధిత శాఖల మధ్య ఫైళ్లుగా తిరుగుతూనే ఉందని సమాచారం. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పంపిన ప్రతిపాదనలు ఇంకా ఆమోదం పొందకపోవడం వల్ల చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ స్పష్టమైన సమాధానం మాత్రం ఇప్పటివరకు లభించలేదని సిబ్బంది అంటున్నారు.అధికారుల చుట్టూ తిరుగుతున్న ఆపరేటర్లు...పారితోషికం కోసం పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ త్వరలో వస్తుందని,ఫైల్ ప్రాసెస్‌లో ఉందఅనే సమాధానమే వస్తోందని డాటా ఎంట్రీ ఆపరేటర్లు వాపోతున్నారు. దీంతో చాలా మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సర్వే ద్వారా కోట్లాది కుటుంబాల వివరాలు సేకరించబడినప్పటికీ ఆ పనిని చేసిన సిబ్బందికి పారితోషికం ఆలస్యం కావడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బందికి సమయానికి చెల్లింపులు చేయకపోవడం అన్యాయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**వెంటనే చెల్లింపులు చేయాలని డిమాండ్...**

సర్వేలో పనిచేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లు పెండింగ్‌లో ఉన్న రూ.74 లక్షల పారితోషికాన్ని వెంటనే విడుదల చేసి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చెల్లింపులు ఇంకా ఆలస్యం అయితే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

## సింగన్నగూడెంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షి ంచి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇంకా ఏఏ పనులు పెండింగ్‌లో ఉన్నాయో, ప్రస్తుతం జరుగుతున్న పనులు ఏ దశలో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పనులను ఎప్పటివరకు పూర్తి చేస్తారో అధికారులను ప్రశ్నించారు.ఇండ్ల వద్ద విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ఇంకా ప్రారంభం కాని పనులు ఎందుకు ఆలస్యమయ్యాయో తెలుసుకుని వాటిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి ఇంటికి సంబంధించిన నిర్మాణ పనులు, ఫినిషింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ఇండ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని చెప్పారు. లబ్ధిదారులకు ఇళ్లను త్వరితగతిన అందజేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో హౌసింగ్ ఏ.డి శ్రీరాములు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అసెంబ్లీని అడ్డుకుంటే వదిలిపెట్టం!

**కేటీఆర్ కుట్రలు సహించం కేసీఆర్‌ను సభకు తీసుకురా:**

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర హెచ్చరిక చేశారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీని ఎలా అడ్డుకోవాలో శిక్షణ పొందుతున్నట్లు కేటీఆర్ వ్యాఖ్యలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీని అడ్డుకోవడంపైనే శిక్షణ ఇచ్చారని కేటీఆర్ మాటలతోనే అర్థమవుతోందన్నారు. శిక్షణ తర్వాత కూడా కేటీఆర్ తీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదని విమర్శించారు.ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని కేటీఆర్ చెబుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా రెండున్నర సంవత్సరాలు కూడా పూర్తికాలేదని అన్నారు. అంటే సగం కాలపరిమితి కూడా గడవకముందే హామీలపై విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఇప్పటికే సాధ్యమైన హామీలను అమలు చేశామని, మేము చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్నామని అయిలయ్య తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణను అప్పుల కుప్పగా మార్చినా కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొంటూ పాలన సాగిస్తున్నారని అన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కనీసం సగం కూడా నెరవేర్చలేదని, అన్ని వర్గాలను మోసం చేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదేనని ఆయన విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి మోసం చేశారని, దళిత బంధు పేరుతో ప్రజలను దగా చేశారని ఆయన ఆరోపించారు.గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి కనీసం మూడు అడుగుల భూమి కూడా ఇవ్వలేదని, బీసీలకు బీసీ బంధు పేరుతో ద్రోహం చేశారని విమర్శించారు. రైతులకు ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి హామీలను కూడా అమలు చేయలేదని ఆరోపించారు.ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఘోరంగా ఓడించినప్పటికీ వారి తీరులో మార్పు కనిపించడం లేదన్నారు.



కేటీఆర్‌కు దమ్ముంటే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలని సవాల్ విసిరారు.ప్రతిపక్ష నాయకుడిని ఫామ్ హౌస్‌లో ఉంచి కుట్రలు చేస్తూ అసెంబ్లీని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తూ, అసెంబ్లీని అడ్డుకుంటే వదిలిపెట్టబోమని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




ఆలేరు, మార్చి 10, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పాకాల మోనిక హరీష్, బీజాని కళ్యాణి మధు, యాట శివ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, ఏంటి ఫయాజ్, దయ్యాల సంపత్, ఎండీ జమాల్, బన్నీ, కటకం బాలరాజు, ప్రశాంత్, టింకు, బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి



తుర్కపల్లి ,మార్చి 10 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం చోక్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ భూక్యరాజారాం నాయక్ మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల నష్టపరిహారాన్ని త్వరగా ఇప్పించాలని ,పునరావాస నూతన గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి త్వరగా అభివృద్ధి చేయాలని , పట్టా భూముల నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని, ఇప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు బతుకుదెరువు కోసం వలస వెళ్లిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆర్డీవో తో మాట్లాడి భూ నిర్వాసితుల సమస్యను త్వరగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఆర్డిఓ ఫోన్లో మాట్లాడుతూ త్వరలో గ్రామాన్ని పర్యటిస్తామని సాధ్యమైనంత త్వరగా మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్షా ప్యాడుల బహుకరణ

తుర్కపల్లి ,మార్చి 10 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ పరీక్షా ప్యార్ లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మండలంలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థులకు తానే స్వయంగా ఢిల్లీ పర్యటనకు తీసుకొని వెళ్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. మోతీరాం తండా కు చెందిన బానోతు శ్రీను మాట్లాడుతూ పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, మాధవరం కృష్ణ, గుండ ప్రభాకర్, మాధవరం రాజయ్య, సురబోయిన యాదగిరి ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



.అనంతగిరి మార్చి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె సలీమా ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె సలీమా మాట్లాడుతూ పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కంక్షించారు. పాఠశాలతో పాటు గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టాలన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో వీడ్కోలు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపతి కనక రావు, పాక బాలరాజు, లక్ష్మయ్య, నర్రా గోవిందరెడ్డి, పిడి సైదులు, షేక్ హుస్సేన్, షేక్ మస్తాన్, జానకి రాములు, ఉపేంద్రమ్మ, జాన్మియా తదితరులు పాల్గొన్నారు

## గాలికుంటు నివారణ టీకాలు

రాజాపేట మార్చి 10 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవులకు గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలకు శ్రీకారం చుట్టారు. మంగళవారం చల్లూరు గ్రామలలో ఆవులకు గేదలకు గాలి కుంటూ నివారణటీకాలు వేశారు .ఈ కార్యక్రమం రఘునాథ్ పూర్ డాక్టర్ కటకం భాస్కర్, ఎల్ ఎస్ ఏ చవాన్ రాజు. సర్పంచ్ బీమా గాని రూప బాల నరసయ్య గౌడ్ ఉప సర్పంచ్ బొంత సుధాకర్ లు పాల్గొన్నారు

## గౌరవ వేతనంతో పరీక్ష ప్యాడ్లు అందజేసిన సర్పంచ్



రాజాపేట మార్చి 10 ప్రభాతవార్త

రాజాపేటలోని ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు తన గౌరవ వేతనము నుండి రాజాపేట సర్పంచి కోయ మధు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. వందమంది పరీక్ష ప్యాడ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పచ్ నమిల కేదారి, రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు, స్కూల్ స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు

## సంఘటిత శక్తి ద్వారానే రైతుల సమస్యల పరిష్కారం

తుర్కపల్లి ,మార్చి 10 ప్రభాతవార్త

సంఘటిత శక్తి ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మాదాపురం గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు కడియాల అశోక్ అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు. భారతీయ కిసాన్ 1949లో మార్చి 4వ తేదీ రాజస్థాన్ లో ప్రారంభించబడి దేశవ్యాప్తంగా సభ్యత్వం చేస్తూ రైతు సమస్యలను పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సంస్థగా ఉన్నదని అన్నారు. పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే అని నినాదం ద్వారా ముఖ్యంగా గ్రామ మంత్రిని ఒక కుటుంబంగా సంఘం భావిస్తుందని అన్నారు. రైతులు పండించే పంటలకు ఉత్పత్తి ఖర్చుల ఆధారంగా లాభసాటి రావాలని భారతీయ కిసాన్ సంగ్ యొక్క లక్ష్యం అని అన్నారు. విద్యుత్ కనెక్షన్ కు సంబంధించిన విషయాన్ని స్థానిక కమిటీ విద్యుత్ అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార దర్శి తునికి నరేందర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి రావి నరసింహారెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు బెజ్జంకి పాపిరెడ్డి మండల కార్యదర్శి సుంకరి శంకరయ్య, గ్రామ సభ్యులు, రైతులు పాల్గొన్నారు

## మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షం....



... కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త:

ప్రతి కుటుంబంలో మహిళలకు సముచిత గౌరవం, గుర్తింపు లభించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని పలువురు మహిళ ప్రజా ప్రతినిధులు, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఉపాధ్యక్షురాలు భ్రమరాంబ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో సమానంగా ముందంజలో ఉన్నారన్నారు. రాజకీయాల్లో సైతం ప్రజా ప్రతినిధులుగా రాణిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు భూక్య తిరుపతమ్మ, రైతు కూలీల మేస్త్రి పద్మావతి, పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలమ్మ, వెంకమ్మలను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి సౌజన్యంతో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ కౌన్సిలర్ పద్మావతి, భ్రమరాంభ, శోభారాణి, లక్ష్మీ సామ్రాజ్యం, మాజీ కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి, పద్మ, తిరుపతమ్మ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి వీడి పరీక్షల్లో విజయం సాధించాలి..



.... కోదాడ, మార్చి 10, ప్రభాతవార్త :

పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మానసిక, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ సూచించారు. మంగళవారం బాలాజీనగర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ˇజయంబు నిశ్చయంబుర్రా అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినప్పుడే ఫలితాలు బాగుంటాయన్నారు. పరీక్షల చివరి దశలో అనుసరించాల్సిన విద్యా మెళకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ డబ్ల్యు ఓ నాగజ్యోతి, నాగేశ్వరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



మునగాల ,మార్చి 10, ప్రభాతవార్త

:మండల పరిధిలోని ముకుందాపురంలో వ్యవసాయ పంట పొలాలను వ్యవసాయ అధికారి బి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సోకుతున్నటు వరి పంట తెగుళ్లపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్గి తెగులు మెడ విరుపు తెగులు కు పిచికారి చేయాల్సిన మందులను రైతులకు సూచించారు. అగ్గి తెగులుకు ట్రై సైక్లోజోల్ లేదా ఐసోపురుర్తిలిన్, అజాక్షి స్ట్రోబిన్ ట్రై సైక్లోజోల్ మందులు పిచికారి చేయాలన్నారు. నల్లికి అబామెక్టిన్, కాటుక తెగులుకు ప్రోపిక్ కనజోల్ పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట ఏ ఈ ఓ మహిత రైతులు గోపిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు, బుల్డోజర్ పాలన : గొంగిడి మహేందర్ రెడ్డి

**ఆలేరు, మార్చి 10 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కాదని, పేద ప్రజలపై బుల్డోజర్ పాలన సాగిస్తోందని మాజీ డీసీసీబీ చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో కొన్ని విషయాలను దాచిపెట్టి ప్రజలను మోసం చేశారని అన్నారు. సెప్టెంబర్ 11న సీసీఎల్ నుంచి తహసీల్దార్‌కు జీఓ జారీ చేసి ఆలేరు పట్టణంలోనే 839 మంది రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చారని తెలిపారు. ఆలేరు పట్టణంలోని 1019, 1026, 961, 589, 7, 1044, 1106, 1115, 526 సర్వే నంబర్ల పరిధిలో ఉన్న మొత్తం 547 ఇండ్లను కూడా నిషేధిత (ప్రొహిబిటెడ్) జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. ఈ జాబితాలో ఉన్న భూములు ఇండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం ,రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఆలేరు తహసీల్దార్ ఎందుకు ప్రజలకు వెల్లడించలేదని ప్రశ్నించారు. అక్టోబర్ 22, 2025 నాటి మున్సిపల్ ఎన్నికల ముందు ఈ విషయాన్ని బయటపెట్టినట్లయితే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కేది కాదని వ్యాఖ్యానించారు. ఆలేరు నియోజకవర్గంలో సుమారు 7000 ఆస్తులు నిషేధిత జాబితాలో ఉండగా, అందులో 5000 మంది రైతుల భూములు ఉన్నాయని తెలిపారు. ఇటీవల యాదగిరిగుట్టలో ఒక కాంగ్రెస్ కార్యకర్త తన కూతురు పెళ్లి కోసం బ్యాంకు లోన్ కూడా పొందలేక సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో స్థానం ఉండదని, ఇది అబద్ధాల పార్టీ అని మండిపడ్డారు. ప్రజలందరూ ఐక్యంగా నిలబడి ఈ నిర్ణయాలను ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేకు దమ్ము ధైర్యం ఉంటే నిషేధిత జాబితాను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా తొలగించే వరకు టీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ లు పాకాల మోనిక హరీష్, బీజాని కళ్యాణి మధు, యాట శివ, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, జమాల్ తదితరులు పాల్గొన్నా



# పంచాయతీ కార్యదర్శుల అక్రమ బదిలీలు వెంటనే రద్దుచేయాలి

**దేవరుప్పుల, మార్చి 10 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీల అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దేవరుప్పుల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరు ఉద్యోగులపై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి కుట్రపడ్డారని ఆరోపించారు. 90శాతం బదిలీలు, రెండేళ్లు నిండకముందే కనీసం పంచాయతీ కార్యదర్శులను ఆప్షన్లు అడగకుండా పలుప్రాంతాలకు పంపడం ప్రభుత్వ ఆరాచకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులపై వారు ప్రతాపం చూపిస్తున్నారని ఆరోపించారు. సొంత డబ్బులుపెట్టి గ్రామాలను చక్కదిద్దిపంచాయితీ కార్యదర్శులే గుర్తుపెట్టుకోవాలన్నారు. వెంటనే అక్రమ బదిలీలను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుండి పాలకవర్గం లేకున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాకున్నా కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి కార్యదర్శి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి గ్రామపంచాయతీలను నడిపించా రన్నారు. జనగామ జిల్లాలో రాత్రికి రాత్రే 160మంది పంచాయతీ కార్యదర్శులను డిప్యూటేషన్‌పేరుతో బదిలీ చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 90బదిలీలు చేయడం ఝాన్సీ రెడ్డి, యశస్వినిరెడ్డి కుట్రేనని అన్నారు. ఒక్కో కార్యదర్శికి మూడునుంచి ఐదులక్షల మధ్యలో బిల్లులు రావాలని, అవి వచ్చే సమయంలో బదిలీలు చేయడం ఏంటన్నారు. బిల్లురాక కుటుంబ పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులను ఇప్పుడు డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయాల్సిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీలు

**- మత్తుపదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే అందరిలక్ష్యం కావాలి**

**-ఈగల్‌ఫోర్స్ ఎస్‌పీ (నార్కోటిక్) సీతారామ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జనగామ నెహ్రూపార్క్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సూర్యాపేట రోడ్డులోని ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు పోలీసులు విద్యార్థులతో కలిసి





డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారుఅనంతరం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఎస్పీ సీతారాం మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావాన్ని వివరించారు. గంజాయి, గుట్కా, సిగరెట్లు, మద్యంవంటి మత్తు పదార్థాలవల్ల కలిగే నష్టాలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై ఉండే కఠినశిక్షలను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలు పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈగల్‌ఫోర్స్ టోల్‌ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని సూచించారు. ఏసీపీ (ఐపీఎస్) నితిన్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంవల్ల కలిగే శారీరక, మానసిక సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూడ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు తెలిసినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు. డ్రగ్స్ రహిత తెలంగాణ స్థాపనకు తమ వంతుగా కృషి చేస్తామని విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీతేజ జనగామ ఎస్ఐలు భరత్, రితీష్, నర్సయ్య పోలీసు సిబ్బంది, జనగామ మున్సిపల్ చైర్మన్, కడకంచి బాలమణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ భూష పర్వతాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఈగల్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ విజయభాస్కరరెడ్డి, ఎస్ఐ ఎస్.కె.హమీద్, ఎంపిడివో మమత అన్నారు. మంగళవారం పోచన్నపేట, బచ్చన్నపేట, లింగంపల్లి ఆలింపూర్ గ్రామలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థులకు, విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోచన్నపేట, బచ్చన్నపేట, లింగంపల్లి ఆలింపూర్ గ్రామాల సర్పంచులు ఫీరోజ్,అల్వాల నర్సింగరావు, మద్దికుంట రాధరెడ్డి, పాకల నాగలక్ష్మి, బచ్చన్నపేట ఉప సర్పంచ్ బైరి రజిత, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**- దేవరుప్పులలో..:**

డ్రగ్స్‌ను అలవాటు చేసుకుని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ అడ్డుకట్ట అనే కార్యక్రమం ఈగల్ ఫోర్స్ తెలంగాణ, దేవరుప్పుల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరప్పులలో పలు పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ యువతకు మంచి భవిష్యత్తు ఉందని, డ్రగ్స్‌కు అలవాటుపడి తమజీవితాలను నాశనం





చేసుకోవద్దన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళుతున్న విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రతినిత్యం ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం గౌడ్, దేవరుప్పుల పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, ఉపసర్పంచ్, డిప్యూటీ తహసిల్దార్ ఎంపీఓ, ఏవో, మెడికల్ ఆఫీసర్, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

సమాజంలో మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలిస్తేనే సమాజం వికసిస్తుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై బస్టాండ్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకూ అవగాహన ర్యాలీని స్థానిక ఎస్ఐ చింతా రాజు, నార్కోటిక్ ఎస్ఐ సుదర్శన్‌లతో కలిసి పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం ఎస్సై చింతారాజు, నార్కోటిక్ ఎస్ఐ సుదర్శన్లు మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అందరికీ అర్థంఅయ్యేలా కళా ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ.షన్న, జీపీ పాలకవర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది, మండలకేంద్రంలోని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**- నర్మెటలో..:**

మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలని ఎస్సై నగేష్ అన్నారు నర్మెట్ట మండలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఈగల్ ఫోర్స్ హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో నర్మెట మండలంలో నర్మెట్ట, వెల్దండ, హనుమంతపూర్ మచ్చుపహాడ్ గ్రామాలలో అవగాహనలో భాగంగా పిల్లల భద్రత... డ్రగ్స్ కు అడ్డుకట్ట... అని విజయవంతంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈగల్ టీం ఏసిపి హరిచంద్రరెడ్డి, నర్మెట పోలీస్ సిబ్బంది, నర్మెట్ట తహసీల్దార్ రామానూజా చారి, డాక్టర్ సిద్దార్థరెడ్డి పాల్గొన్నారు.

**- రఘునాథపల్లిలో..:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ అవేర్నె మైన్ ప్రోగ్రామ్సు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన రఘునాథపల్లి, కంచనపల్లి, ఖిలాషాపూర్, కోమల్ల గ్రామాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో పిల్లల భద్రత, డ్రగ్స్ నివారణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈగల్ పోర్స్ డీఎస్పీ. శివన్నాయుడు, జనగామ రూరల్ సిఐ ఎ.శ్రీనివాస్ రెడ్డి. స్థానిక ఎస్ఐ డి.నరేష్, రఘునాథపల్లి మండల తహశీల్దార్ పణికిషోర్, ఎంపిడిఓ శ్రీనివాస్, గ్రామాల సర్పంచ్లు, డాక్టర్లు. గ్రామ సెక్రటరీలు, ఫారెస్ట్ అధికారులు. అంగన్వాడీ సిబ్బంది. ఏఎన్ఎంలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**- తరిగొప్పులలో..:**

మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీస్‌శాఖ సిఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. తరిగొప్పుల మండలకేంద్రంతో పాటు మరియాపూర్, సోలిపూర్, పోతారం గ్రామాలలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంవల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు గ్రామస్తులకే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు అర్జుల జ్యోతిరెడ్డి, సుంకు అంజయ్య, దండెం శ్రీనివాస్, ఎరువా సుజాత, శాఖల అధికారులు పాల్గొన్నారు.

**- చిల్పూర్‌లో..:**

చిల్పూర్ మండలకేంద్రంతోపాటు మల్కాపూర్, చిల్పూరు, ఫతేపూర్, దేశాయితండా గ్రామాలలో స్థానిక చిల్పూరు ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన గంజాయి మత్తు పదార్థాలపై గ్రామ ప్రజలకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ భీమ్‌శర్మ, ఈగల్ సీఐ రాజు మత్తుపదార్థలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయకూమార్, ఎంపీడీవో ఇంచార్జ్ ఎంపీవో రామకృష్ణ, మండల వైద్యాధికారి కుషాని, ఏవో నజీరుద్దీన్, ఎంఈవో గోవర్ధన్, ఎక్స్ఛేంజ్ సీఐ భాస్కరరావు, గ్రామ సర్పంచ్లు ఎడవల్లి లావణ్య, నలిమేల అనిత, గుగులోతు లక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా భేరిపూజ సకల దేవతా ఆహ్వాన ఉత్సవం

**మేళ్ళచెర్వు మార్చి 10 ప్రభాతవార్త:**



స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయములో మంగళవారం 28వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల 2వ రోజు కార్యక్రమాలలో భాగంగా భేరిపూజ సకల సమస్త దేవీదేవతల ఆహ్వాన ఉత్సవం, తిరువీధి ఉత్సవం, మహాకుంభఆరాధన, అగ్నిప్రతిష్ట, ధ్వజారోహనము, సహస్రకమ లార్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ ములు, సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృతాబి. షేకములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, పల్లకిసేవలు, నిత్య పూర్ణాహుతి, విశేష అర్చనలు, ఆరాధనలు, వేధపండితుల మంత్రోచ్చరణ ముల, మంగళవాయిద్యములు, మేళతాళముల నడుమ కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వర రావు, శ్రీకుమారి, మునగాల రామమోహనరావు, అరుణ, కాచవరపు బాబురావు, నిర్మల, నందనముడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్, ముడుంబై వెంకటక్రిష్ణమాచార్యులు, రంగనాధా చార్యులు, మధుసూధనా చార్యులు, రంగారాజ బట్టర్స్వామి, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బటర్ శేషుతో పాటు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామి వారి శిష్యబృంధం పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు మండలంలో శ్రద్ధగా ప్రజాపాలన కార్యక్రమాలు

**మేళ్ళచెర్వు మార్చి 10 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో మండలములోని 16 గ్రామ పంచాయితీలలో మంగళవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక, 99రోజుల కార్యచరణ, ప్రణాళిక, కార్యక్రమాలలో భాగంగా పురవీధుల పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రత, కార్యలయాలు, పాఠశాలల పరిశుభ్రత, వివిధ కార్య క్రమాలలో ప్రత్యేకశ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్ అలీ, తహశీల్దార్ నూకల రాజేంధర్రెడ్డి, సర్పంచులు బచ్చు పద్మావతిశీనివాసరెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, కనకయ్య, భవానీసత్యనారాయణ, అరుణరమేశ్, మంజులసుధాకర్, శ్రీనివాస్ నాయక్, సైదా, త్రివేణిగోపిరెడ్డి, గోపిక్రిష్ణ, నాగమణివెదరవి, గురవయ్యయాదవ్, నాగూల్మీరా, సురేశ్, స్వామి, సైదమ్మరాములు, కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేంధర్, నాగేంద్ర బాబు, రశీద్, రామక్రిష్ణ, సునీత, వెంకటేశ్వర్లు, శ్యామ్కుమార్, దీప్తి, రాజశేఖర్రెడ్డితో పాటు అన్ని కార్యాలయాల సిబ్బంది, గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి

**గరిడేపల్లి,మార్చి 10, ప్రభాతవార్త :**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పీఎంజే ఎఫ్ ఏదుల అంజిరెడ్డి ఆర్థిక సహకారంతో 6 వేల విలువగల క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో క్రీడారంగంలో రాణించేందుకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ముప్పాల సువర్ణ,డిస్టిక్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,జిలకర రామస్వామి,కందిబండ శ్రీనివాస్,బాల వెంకటేశ్వర్లు,గంధం శావయ్య పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించాలి

**గరిడేపల్లి,మార్చి 10, ప్రభాతవార్త :**

రైతుల ఆదాయం పెంపు కోసం శాస్త్రవేత్తలు నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించాలని దక్షిణ తెలంగాణ మండలం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఎల్. కృష్ణ పేర్కొన్నారు.మంగళ వారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కే.వి.కే లో నిర్వహించిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. వరికి ప్రత్యామ్నా యంగా ఆరుతడి పంటలను ప్రోత్స హించడం, సమగ్ర వ్యవసాయ విధానాలు,ప్రకృతి వ్యవసాయం మరియు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు దిశా నిర్దేశం చేయాలని తెలిపారు. అనంతరం కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి డి.నరేశ్,సిహెచ్.



నరేష్,ఏ. కిరణ్,డి.ఆదర్శ్,డా.పి.అక్షిత్ సాయి, యన్.సుగంధి 2025-26 సంవత్సరం లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరించారు. శాస్త్రవేత్తలు తమ తమ విభాగాల్లో చేపట్టిన కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. సమావేశంలో నాబార్డు డీడీఎం డి. రవీందర్ నాయక్,ప్రొఫెసర్ డా.ఎన్. ప్రవీణ్,జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి,కంపసాగర్ కే.వి.కే హెడ్ డా.పి.చంద్రశేఖర్,మండల వ్యవసాయ అధికారి డి.ప్రీతం కుమార్,జిల్లా ఉద్యాన అధికారి ఎం.మహేష్,శాస్త్రీయ సలహా సంఘ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అందించిన మెగా హెల్త్ క్యాంపు

**గరిడేపల్లి,మార్చి 10, ప్రభాతవార్త :**



గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. మంగళవారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ,చంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి మెగా హెల్త్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రత్యేక నిపుణుల వైద్య బృందం నిర్వహించిన శిబిరంలో అన్ని రకాల పరీక్షలు చేసి,అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారని,ప్రతి సంఘబంధం మహిళా సభ్యులకూ సేవలు అందించబడ్డాయి అని తెలిపారు.డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్,స్త్రీల వైద్యం,పిల్లల వైద్యం,కంటి,దంత, ఆర్థోపెడిక్ నిపుణులతో కూడిన బృందం పాల్గొని మొత్తం 278 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి టీఎచ్ ల్యాబ్కు పరీక్షల కోసం పంపించినట్లు తెలిపారు. వైద్యులు ఆయేషా,యశ్వంత్, అరుణ్ నాయక్,నిఖిల్, షాలిని, హరిప్రియ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్రవంతి,సిహెచ్ఓ తీగల నరసింహ, ఎంఎల్హెచ్పిలు సుష్మ,సంతోష్ కుమార్,అశోక్,సాయి కుమార్, ఉపసర్పంచ్ మాతంగి సంజీవ, కార్యదర్శి జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.సూపర్వైజర్లు అంజయ్య గౌడ్,వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద,ఏఎన్ఎం లు కవిత,అంజలి,రేణుక,సరస్వతి మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్ధ్య పనులు వేగవంతం.. ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

### బ్లీచింగ్ పౌడర్ చల్లింపును పర్యవేక్షించిన వార్డు సభ్యుడు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 10** నార్కెట్పల్లి పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 3వ వార్డులో పారిశుధ్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు వార్డు సభ్యుడు పాలకూరి రమేష్ తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లించే పనులను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఎటువంటి పారిశుధ్ధ్య సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన పనుల కోసం గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్తో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని, 3వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పాలకూరి రమేష్ పేర్కొన్నారు

## కల్మలచెరువులో నేడు మెగా హెల్త్ క్యాంపు

**గరిడేపల్లి,మార్చి 10, ప్రభాతవార్త :**

ప్రజలకు మెరుగైన ఉచిత ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజులు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కల్మల్ చెరువు గ్రామంలో బుధవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు. గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామ పిహెచ్ సి పరిధిలోని పెద్దలు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్యా న్ని పరీక్షించించుకొలన్నారు. రక్తపోటు,షుగర్,సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు ఇచ్చేందుకు గైనకాలజిస్ట్, ఆర్థోపెడేషియన్,నేత్ర వైద్యుడు, దంతవైద్యుడు,జనరల్ మెడిసిన్, శిశువైద్యుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ మెగా హెల్త్ క్యాంప్ ప్రధాన లక్ష్యమని వారు అన్నారు.ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచించారు.

## సర్వేపల్లి గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్ ఉపేందర్ రెడ్డి.

**ఆత్మకూరు ఎం మార్చి 10 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ ఎం మండలంలో సర్వేపల్లి గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో మంజూరైన 10 లక్షల సిసి రోడ్డు పనులు మంజూరు కాగా అందులో సిఆర్ఆర్ నిధులతో మంజూరైన ఐదు లక్షల సిసి రోడ్డును సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గల్లీకి సిసి రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏ షబోయిన వెంకటేశం వార్డు మెంబర్లు పంది మహేష్ కొమ్ము స్వామి గ్యార నరేష్, ఎం దశరథ ,ఎం మార్కండేయ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏషా బోయినరవి ,నాయకులు కే రంగారెడ్డి కే సుదర్శన్ రెడ్డి మల్లెల సిద్ధులు ,దంతూరి విజయ్ కుమార్ ,స్వామి సిపిఐ నాయకుడు జక్క దయాకర్ రెడ్డి ,అమరేందర్ రెడ్డి ఎంఈఓ కే నరసింహారెడ్డి, మేడి వెంకటేష్ ,మచ్చ నరసింహ, కారోబార్ పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో గంజాయి దందాపై ఎక్సైజ్ దాడి

### 170 గ్రాముల గంజాయి స్వాధీనం, వెస్ట్ బెంగాల్‌కు చెందిన నిందితుడు అరెస్ట్



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నిఘాలో భువనగిరి పట్టణంలో గంజాయి విక్రయానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని అధికారులు అరెస్ట్ చేశారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ బృందం భువనగిరి పట్టణ పరిధిలో గంజాయి అమ్మకానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సనౌల్ షేక్ వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని మాల్దా జిల్లా ముహబ్బత్‌పూర్, దుఇసతాబిఘి గ్రామానికి చెందినవాడు. నిందితుడి వద్ద నుంచి సుమారు 170 గ్రాముల ఎండిన గంజాయి, మత్తు పదార్థంలా అనుమానిస్తున్న గుర్తు తెలియని పదార్థం 2.400 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరు పరచగా 35 రోజుల రిమాండ్ కోరినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి..

*నూతనకల్.. మార్చి 10 (ప్రభాతవార్త)....*

పశువులకు వచ్చే గాలికుంటూ వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి వేయించాలని సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్



అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆవులు, గేదెలు, 4 నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని గ్రామంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి శంకర్, ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ, గ్రామ పాలకమండలి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి..

*నూతనకల్.. మార్చి 10 (ప్రభాతవార్త)..*

నూతనకల్ గ్రామంలో నెలకొని ఉన్న మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం



గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయం ఎదురుగా బోర్ వేయించి మాట్లాడారు. గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు ఉప్పల వీరు యాదవ్, దానబోయిన మంగమ్మ గోవర్ధన్, మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సంగినేని సురేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల ముందు విద్యార్థులకు తోడుగా కొమ్మాల యువత

*జాజిరెడ్డిగూడెం మార్చి 10 (ప్రభాత వార్త):*

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కొమ్మాల గ్రామ యువకులు సామాజిక సేవా కార్యక్రమం చేపట్టి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, నీటి బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేసి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని యువకులు ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు యువకులు శంకర్, ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, సతీష్, రాకేష్ పాల్గొన్నారు. అలాగే కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన కుంటిగొర్ల మధు, పాలబిందెల ప్రవీణ్‌కు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పశువులకు టీకాల కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ బింగి

*జాజిరెడ్డిగూడెం మార్చి 10 (ప్రభాత వార్త):*

జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పశువులకు గాలి కుంటూ వంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులు,



గేదెలు, గొర్రెలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు టీకాలు, ఇంజెక్షన్లు, మందులు అందుబాటులో ఉంచాలని గ్రామ ప్రజలు కోరారు. ప్రజల అభ్యర్థనపై సర్పంచ్ బింగి కృష్ణమూర్తి స్పందించి గోపాల మిత్ర భవనాన్ని టీకాల కార్యక్రమం కోసం వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం సురేందర్, 9వ వార్డు మెంబర్ బొల్లం సైదులు, కీర్తి వెంకటేశ్వర్లు, పులిచర్ల శ్రీరాములు, నిమ్మల అడివయ్య, సైదుల సమ్మయ్య, ఆకుల కిష్టయ్య, భాషబోయిన మల్లయ్య, పోలేబోయిన లింగయ్య, ఎల్లమ్మ, యాదమ్మ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

*మోతె, మార్చి 10 (ప్రభాత వార్త)..*

మోతె మండలంలోని మామిళ్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకట



రామ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల అనుబంధాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. నిర్మల, పి. నలిని, టి. సంధ్యారాణి, ఎ. వెంకట్రాం రెడ్డి, జి.వి. నరసింహారావు, ఎ. సీనయ్య, డి. శ్రీకాంత్ రెడ్డి, ఎం. రేణుక, బి. చాంప్లా, సిహెచ్. కవిత, ఎన్. వెంకన్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్

*సూర్యాపేట టౌన్, మార్చి 10, (ప్రభాతవార్త):*

భక్తులకు రక్షణ కల్పించే దైవం హనుమంతుడని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మది తెలిపారు. మంగళ వారం మున్సిపల్



చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో దేవాలయ ఫౌండర్ కొత్త ఆంజనేయులు పిలుపు మేరకు స్వామివారిని దంపతి సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయస్వామి దేవాలయం లేని ఊరు ఉండదు అన్నారు. ఆంజనేయస్వామి గొప్ప యోధుడు, విద్యావంతుడు, ధర్మవరుడు అని, శ్రీరామ చంద్రుడికి నమ్మిన బంటుగా ఉంటూ విశ్వాసానికి ప్రతీకగా వారు నిలిచారని గుర్తు చేశారు. స్వామిని ఆరాధించి వారి ఆశయాలను పాటించాల్సిన ఆధ్యాత్మిక చింతన భక్తులకు ఎంతో అవసరమని చైర్మన్ సూచించారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ భక్తాంజనేయ స్వామి పట్టణ ప్రజలందరినీ చల్లగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్ దేవాలయ అర్చకులు ధరూరి రామానుజాచార్యులు, ధరూరు శ్రీధరాచార్యులు, మాజీ ధర్మకర్త పబ్బా రామమూర్తి, కొత్త రజిని, దేవాలయ క్లర్క్ దేవేంద్ర చారి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నేటి నుండి ఇంటింటికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురా ధ

*భువనగిరి రూరల్ మార్చ్ 10 (ప్రభాతవార్త*

భువనగిరి పట్టణ పరిధిలోని 35 వార్డులోని ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఎం పర్యటించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ తెలిపారు. మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ పట్టణంలోని అనేక సమస్యలపై ప్రజలను భాగస్వాములు చేస్తూ ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరు సహకరించాలని ఉద్యమాల ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, ఎన బోయిన లింగం మూర్తి, వల్దాస్ వెంకటేష్, కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం.

### సీపీఐ(ఎం.ఎల్ మాస్ లైన్

*సూర్యాపేట టౌన్, మార్చి 10, (ప్రభాతవార్త):*

ఆధునిక భారత మహిళ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని పిడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో మనువాదాన్ని, బ్రాహ్మణిజంని ఎండగడుతూ కుల మతాలకు అతీతంగా, మహిళలకు విద్య అందించాలని పరితపించి, 1848లో దళితులకు మొట్టమొదటిగా పాఠశాలను స్థాపించిన ఘనత సావిత్రిబాయి పూలే దంపతులది అని కొనియాడినారు. తర్వాత నాలుగు సంవత్సరాలలోనే 20 పాఠశాలలను స్థాపించి దళితులకు, శూద్రులకు విద్యనందించినారని అన్నారు. 1896 97 ప్రాంతంలో, మహారాష్ట్రలో తీవ్రమైన కరువు వచ్చి, ప్లేగు వ్యాధి విస్తరించిన సందర్భంలో తన సేవలను కొనసాగించి, అంతటి కరువులో కూడ రోజుకు 2000 మంది విద్యార్థులకు భోజన సదుపాయం కల్పిస్తూ, ప్లేగు బారిన పడిన రోగులకు సపర్యలు చేస్తూ, 1897 మార్చి 10వ తేదీన తన అంతిమ శ్వాస విడిచిందని, కానీ ఆమె ఆశించిన సమాజం నేటికి సంపూర్ణం కాలేదని, ఆమె ఆశయాలు ఇంకా నెరవేరలేదని ఆ ఆశయాలను ముందుకు తీసుకు పోవడంలో మనం అందరం అగ్రభాగాన నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగయ్య, గొడ్డలి నరసయ్య, సూరం రేణుక, బొల్లెద్దు సునీల్, ఉత్తరాది నితిన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలి

బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త:




పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని కేవీపీఎస్ మాజీ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ అన్నారు. మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్డమ్ పాఠశాలలో లోకదాస్ పవన్ అధ్యక్షతన నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అభినందన సభ ఏర్పాటు చేశారు. సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యను పరిష్కరించడంతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం నిరంతరం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ వార్డ్ సభ్యులు కట్ట రాజేంద్రప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లోకదాసు పవన్, మండల అధ్యక్షుడు బండారు భగత్, మండల ఉపాధ్యక్షులు కట్ట శివ, నాయకులు సన్నీ, ఫిరోజ్, యశ్వంత్, ఉదయ్, వరుణ్,షైక్ రోనక్ పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**రామన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో మంగళవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పెట్రోల్ పంపులలో మంటలు చెలరేగినప్పుడు వాటర్ కాకుండా ఇసుక,కార్బన్ డై ఆక్సైడ్,ఫోమ్ ద్వారా అదుపు చేయాలని సిబ్బంది సూచించారు.భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెలువడే దట్టమైన పొగ కారణంగా ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని,ఈ సమయంలో చేతి రుమాలు మన ముఖానికి చుట్టుకొని నేలపై ప్రాకుతూ ప్రమాదం నుండి భయపడాలని సూచించారు.ఫైర్ ఇంజన్ లో వాటర్ ఫిల్లింగ్ ఇతర ఉపకరణాలు ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు.ఎన్,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.భీకు,డ్రైవర్ కాశీరాం,ఫైర్ ఫైటర్స్ జే.వెంకటేశ్వర్లు,సిచ్.మధు,పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తాం



**మోత్కూర్ రూరల్ మార్చి 10 ప్రభాతవార్త** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేసే పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించి ఎలాంటి తప్పులు జరగకుండా చూస్తున్నామని మోత్కూర్ ఎంపీడీవో బాలాజీ తెలిపారు. మంగళవారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామపంచాయతీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో బాగం గా పాటిమట్ల హైస్కూల్ నుండి సదరషాపూర్ గ్రామ శివారు వరకు ఉన్న బునాదిగాని కాలువ పూడికతీత పనులను ఎంపీడీవో బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ వేజ్ సీకర్ లు ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ఉదయం పూట వచ్చి మధ్యాహ్న లోపు కేటాయించిన కొలతల మేరకు పనులు పూర్తిచేసుకుని ఇంటికి క్షేమంగా వెళ్లే లా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విలీలీళీ హాజరు పై ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్న కారణంగా అందరు వేజ్ సీకర్ ల్య్ పూర్తి చేయించుకోవాలని కోరారు. ఈ కేవైసీ పూర్తి అయిన వేజ్ సీకరులకు మాత్రమే పనులు కల్పిస్తామని తెలిపారు. అందరూ వేజ్ సీకర్ లకు రెండు సార్లు హాజరు తప్పనిసరి ప్రభుత్వం చేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కరుణాకర్ ఉపాధి హామీ సిబ్బంది నరేష్ మరియు వేజ్ సీకర్ లు హాజరయ్యారు.

## తిమ్మాపురంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కొసన లక్ష్మి.

ఆత్మకూరు ఎం మార్చి 10 ప్రభాతవార్త.



మండలంలో తిమ్మాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పది లక్షలు మంజూరైన సిసి రోడ్డు పనులు మంజూరు కాగా అందులో సిఆర్ఎఫ్ నిధులతో ఐదు లక్షల సిసి రోడ్డు పనులను మంగళవారం నాడు సర్పంచ్ కొసన లక్ష్మి కిష్టయ్య యాదవ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొసన పావని, మల్లేష్ యాదవ్ వార్డు మెంబర్లు కొసన మమత శ్రీశైలం యాదవ్ తుమ్మల మహేందర్ రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొసన కిష్టయ్య మాజీ ఉపసర్పంచ్ కే మధుసూదన్ రెడ్డి మాజీ ఎంఈఓ ఫ్లీజ్ నోముల సరిత రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొంత మల్లయ్య బొంత ఎల్లయ్య కారోబార్ కోల మచ్చ గిరి గౌడ్ నోముల సుమీల అంజిరెడ్డి తుమ్మల రమణ నర్సిరెడ్డి కోల భాగ్యమ్మ బొంత అండమ్మ బట్టు జానకి, తదితరులు పాల్గొన్నారు

## గంజాయి స్మగ్లర్ అరెస్ట్
## 170 గ్రా గంజాయి స్వాధీనం

భువనగిరి రూరల్ మార్చి 10 ప్రభాతవార్త



గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన భువనగిరి పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్ద జిల్లా వెస్ట్ బెంగాల్ కు చెందిన షేక్ సనౌల్ గత కొంతకాలంగా భువనగిరి పట్టణ కేంద్రంలో గంజాయి సరఫరా చేస్తున్నట్లు పక్క సమాచారంతో రంగంలోకి దిగిన ఎక్సైజ్ పోలీసు బృందం నిఘా ఏర్పాటు చేసి నిందితుడు గంజాయి అమ్మకానికి ప్రయత్నిస్తుండగా అనుమానితుడిగా అదుపులోకి తీసుకొని విచారించగా 170 గ్రాముల గంజాయి తో పాటు రెండు కిలోల నాలుగు గ్రాములు మత్తు పదార్థానికి సంబంధించిన ముడిసరుకు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి 35 రోజుల రిమాండ్ కోరుతూ కోర్టులో హాజరు పరిచినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం



**అడ్డగూడూరు, మార్చి10 ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై సోమవారం ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం తనిఖీలు నిర్వహించింది. మండలంలోని చౌల్లా రామారం, కోటమర్తి, అడ్డగూడూరు ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన నోడల్ అధికారి టి. రవికిరణ్ బృందం పాఠశాల పరిసరాల పరిశుభ్రత, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, లెసన్ ప్లాన్స్, ఎఫ్ఎల్ఎన్, స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పరిశీలించారు. అలైన్మెంట్ పాటిస్తూ ఉపాధ్యాయ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సవిత, పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రావణకుమార్ పాల్గొన్నారు.

## ఉగాది పండుగ రోజు సృష్టికర్త అయిన పరమాత్మ దేవుడనే ఆరాధించాలి.

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి మేన వేదిక కమిటీ సభ్యుడు దేవేందర్.

**ఆత్మకూరు ఎం మార్చి 10 ప్రభాతవార్త.** ఈనెల మార్చి 19న రాబోయే ఉగాది పండుగ రోజు సృష్టికర్త అయిన పరమాత్మ దేవుడిని ఆరాధించాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక భువనగిరి చేర్యాల జనగాం కమిటీ సభ్యులు దేవేందర్, పంచాక్షరి, రామరాజు లింగస్వామి, ఆధ్వర్యంలో ఈరోజు యాదాద్రి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోని కొరటికల్ గ్రామంలో చేయడం జరిగింది. మంగళవారం నాడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఉగాది పండగ గొప్పతనం ను శాస్త్రబద్ధంగా వివరించడం జరిగింది భారతదేశంలో ఆరు రుతువులు చాలా గొప్పగా ఉండేలా దేవుడు సృష్టించాడని ఈ సకల చెర ప్రకృతిలను సృష్టించిన దేవుడు పై భక్తి కలిగి ఉండాలని ఉగాది రోజున పరమాత్ముని ప్రార్థించాలని కోరారు ఉగాది అంటే యుగానికి అది అని దేవునికి చేత ఆదివారం ఈ సృష్టి ఏర్పడిందని కాబట్టి మొట్టమొదటి పండుగ మన ఉగాది పండుగని వారు పేర్కొన్నారు పూర్వం ఉగాది రోజున ఆరు గుణాలకు ప్రతీకగా పంద్రుచుల ప్రసాదమును తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించే వారని వారు పేర్కొన్నారు తర్వాత భక్తితో ఉగాది ప్రసాదం స్వీకరించేవారు అని తెలిపారు ఉగాది ప్రసారం రాను రాను ఉగాది పచ్చడగా మారింది. ప్రసాదమని పిలవడం పద్ధతిగా ఉగాది పచ్చడి పండగ చేసుకుంటామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీల సభ్యులు సాయి రాజు లక్ష్మి, నారాయణ ఉపేందర్ ధనమ్మ రాజేశ్వరి, లతా నర్సమ్మ కవిత శ్రీ వాత్సవ్ల పాల్గొన్నారు.

## కష్టంలో నిలిచిన బాల్య స్నేహం

మృతుడి కుటుంబానికి బాల్య మిత్రుల ఆత్మీయ భరోసా

నరసింహ చారి కుమార్తె కీర్తన భవిష్యత్తుకు

రూ.60 వేల ఫిక్సడ్ డిపాజిట్



**గుండాల మార్చి 10 ప్రభాతవార్త:** కష్టకాలంలో తోడుగా నిలిచే స్నేహమే నిజమైన స్నేహమని మరోసారి నిరూపించారు సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు. తమ సహపాఠి క్రి.శే. పడకండి నరసింహ చారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. అనుకోని పరిస్థితుల్లో నరసింహ చారి మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవాలని భావించిన ఆయన బాల్యమిత్రులు ఒక్కటై ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా 2001-02 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి మొత్తం రూ.60,000లను సేకరించి నరసింహ చారి కుటుంబానికి అందించారు. ఈ మొత్తాన్ని ఆయన కుమార్తె కీర్తన భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో పెట్టడం ప్రత్యేకంగా నిలిచింది. చిన్నారి భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం అందరినీ కదిలించింది. తండ్రి లేకుండా ఎదుర్కొంటున్న కష్ట సమయంలో ఆమె చదువు, భవిష్యత్తుకు కొంత భరోసా కల్పించాలని బాల్యమిత్రులు ఈ సహాయం అందించారు. జీవితంలో స్నేహం అనేది కేవలం కలిసి చదివిన జ్ఞాపకాలు మాత్రమే కాదని, అవసరమైనప్పుడు ఒకరికొకరు అండగా నిలబడే మనసు కూడా కావాలని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. కష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబాన్ని ఒంటరిగా వదిలేయకుండా మేమున్నాం అనే ధైర్యం ఇవ్వడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. నరసింహ చారి కుటుంబం ఎదుర్కొంటున్న బాధను పూర్తిగా తీర్చలేకపోయినా, బాల్యమిత్రుల నుంచి వచ్చిన ఈ ఆర్థిక సహాయం వారికి ఒక పెద్ద ఆత్మస్థైర్యాన్ని ఇచ్చింది. ముఖ్యంగా కీర్తన భవిష్యత్తు కోసం చేసిన ఫిక్స్ డిపాజిట్ ఆమె చదువు కొనసాగించడానికి ఉపయోగపడనుంది. ఇలాంటి సంఘటనలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయి. మనుషుల మధ్య స్నేహం, ఐక్యత, పరస్పర సహకారం ఎంత ముఖ్యమో ఈ బాల్యమిత్రులు చేసిన సహాయం స్పష్టంగా తెలియజేస్తోంది.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు

.మహిళలు చైతన్యం కావాలి

: బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ .



**దేవరకొండ, మార్చి 10,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే శ్రీవిద్య పాపంకాదు అవసరమని గుర్తించి కులాలకు, మతాలకు, లింగ బేధాలకు అతీతంగా పాఠశాలలను స్థాపించి విద్యా వ్యాప్తికి కృషి చేసారు. సమాజం నుంచి వేధింపులు ఎదుర్కొని విద్య కోసం ముందడుగు వేశారు వీరిని ఆదర్శంగా తీసుకొని మహిళలు చైతన్యమై అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు ,పున్న వెంకటేష్ , గడ్డం బిక్షమయ్య,పున్న బిక్షమయ్య, పెరికేటి శ్రీనివాస్ చారి, లైబ్రరీ శారద, శివ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో, సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 10




మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( ఎస్ ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఎస్ఎఫ్ఐ నాయకులు భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. మహిళా విద్యాభివృద్ధికి, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుని కొనియాడారు. మహిళలకు విద్యా హక్కు కల్పించేందుకు ఆమె జీవితాంతం పోరాటం చేశారని,సమాజంలో ఉన్న అజ్ఞానం, వివక్షను తొలగించేందుకు ఆమె చేసిన కృషి విశేషమైందని,ఆమె ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ నాయకులు పలువురు అభిప్రాయపడ్డారు . ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఎస్ఎఫ్ఐ నాయకులు క్రాెం రవికుమార్, అఖిల్ కుమార్, మధు, శరత్, సాయికుమార్, మోనిక, లయ, సౌమ్య, లలిత వివిధ డిపార్ట్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి ఉత్సవాల ఏర్పాట్లపై చర్చ

వేణుగోపాల స్వామిని దర్శించిన సర్పంచ్ భరత్ కుమార్



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 10** నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్రిపోతుల భరత్ కుమార్ మంగళవారం శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాబోయే శ్రీరామ నవమి ఉత్సవాల నిర్వహణపై దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా రాబోయే శ్రీరామ నవమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ కలిసి సహకరించాలని ఆయన కోరారు.

# డ్రగ్స్‌కు నో చెప్పాలి.. యువతకు డీఈఓ పిలుపు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త;

మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలను కూడా నాశనం చేసే ప్రమాదం ఉందని విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం బీచ్ మహల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధానికి ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్ ఉపాధ్యాయులు, విద్యార్థుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాల వల్ల వచ్చే తాత్కాలిక ఆనందం కంటే జీవితంలో కష్టపడి సాధించే విజయానందం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువులో పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చెడు అలవాట్లు ఉన్న వ్యక్తుల నుంచి ఎంత దూరంగా ఉంటే, జీవితం అంత మంచిగా ఉంటుందని తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రుల మాట, పాఠశాలలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన అన్నారు. పరీక్షలపై భయాన్ని విడిచి క్రమశిక్షణతో




చదివితేనే విజయాలు సాధ్యమవుతాయని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తీసుకునే నిర్ణయాలే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయని తెలిపారు. మంచి,చెడులను ఆలోచించి సరైన మార్గాన్ని ఎంచుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, షీ టీమ్ సభ్యులు వరలక్ష్మీ, రిసోర్స్ టీచర్లు ఎం. అనిత, జి. రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# యరకల సైదులు గౌడ్ మృతికి పలువురు ఘన నివాళులు

కట్టంగూర్, మార్చి 10, ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని రామ్ నగర్ కు చెందిన ఎరుకల సైదులు గౌడ్ సోమవారం ఆకస్మికంగా మృతి చెందడంతో పలువురు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సైదులు గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సైదులు గౌడ్ అకాల మరణం పలువురిని కంటతడి పెట్టించింది. కాగా సైదులు గౌడ్ కు భార్య లక్ష్మీతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులు అర్పించిన వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనరసింహ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, బుచ్చాల వెంకన్న గౌడ్, కానుగు లింగయ్య, గట్టిగొర్ల సత్తయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, యర్కల సత్తయ్య, గుండు శేఖర్, మద్దెల గణేష్, వార్డు సభ్యులు ఎరుకల శశిధర్ గౌడ్, ఏనుగు సైదులు,



ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, ఐతగోని సైదమ్మ, పులకరం శ్రీను, వివిధ పార్టీల నాయకులు రాచకొండ యాదయ్య గౌడ్, ఎరుకల నాగరాజు గౌడ్, కొంపెల్లి లక్ష్మయ్య, కానుగు లింగయ్య, జిల్లా యాదయ్య, మేడి విజయకుమార్, గోగు సైదులు, మేడి రాములు, పోగుల అంజయ్య, ఎరుకల శ్రీనివాస్, జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ది రమేష్ గౌడ్, కొండా శంకర్ గౌడ్, ఎరుకల యాదగిరి, ఎరుకల సత్యనారాయణ, మిత్రులు దోరేపల్లి ఏడుకొండలు, ఐ.లక్ష్మీనారాయణ, ఎం.వీరయ్య, నిమ్మన గోటి శ్రీను, గంజి అశోక్, మేడి శ్రీను, బొడ్డుపల్లి శ్రీను లతో పాటు పెద్ద ఎత్తున బంధువులు, మిత్రులు తదితరులు ఉన్నారు.

# స్ఫూర్తి విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధన..

ప్రశంసలు అందుకున్న చిన్నారులు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 10** మండలంలోని నెమ్మాని గ్రామంలోని స్ఫూర్తి విద్యాలయంలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయులు మరియు నిర్వాహకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పదవులను చేపట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ వైష్ణవి, కరస్పాండెంట్‌గా డి. ఉదయ్, చైర్మన్‌గా బి. శర్వాణి, విద్యాశాఖ మంత్రిగా బి. శరణ్య, కలెక్టర్‌గా ఎన్. భవాని, డీఈవోగా ఎన్. శివాని, డిప్యూటీ డీఈవోగా జై సుశాంత్, జాయింట్ కలెక్టర్‌గా ఏ. స్వప్న, ఎమ్మార్వోగా ఏ. గౌతమ్, ఎండీఓగా జి. మధు శ్రీ, ఎంఈఓగా కె. ఉమా, ఆర్డీవోగా సిహెచ్. నాగచైతన్య బాధ్యతలు నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు మల్లేష్, నరసింహ, వెంకట్ రెడ్డి, రాజు శేఖర్, మోని మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

# ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి ప్రజల క్షేమం కోరిన ఎమ్మెల్యే వేముల

**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 10** నార్కెట్‌పల్లి పట్టణంలో భక్తిశ్రద్ధలతో



నిర్వహించిన ఎల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి వేముల వీరేశం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఈ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు. పండుగ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో సంప్రదాయబద్ధంగా ఎల్లమ్మ తల్లి పూజలు నిర్వహించడంతో భక్తి వాతావరణం నెలకొంది.కార్యక్రమం లో పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.